ఓం

శ్రీః

# నారాయణశతకమ్

(లఘుటీకయా)

(తెలుగుమూలమ్ :: పోతనకవికృతమితి జనశ్రుతిః)

అస్మాకం పిత్రోః కథాశేషయోః

జోగాంబాసుబ్బరాయయోః

స్మృత్యర్థం సమర్పితమిదమ్

1946 తమే శకవర్షే - క్రోధిని – ఆశ్వయుజ మాసే -శుక్లప్రతిపది

02-10-2024


రచయితా

మార్కణ్డేయప్రసాదః

ఆంధ్రరైపీఠ విశ్రాంతాధికారీ

101, ప్రైమ్ ఎంక్లేవ్, అలకాపురీ

భాగ్యనగరమ్ - 500035

చరవాణీ - 9440260163


తెలుగు మూలము :: బమ్మెర పోతన ( అని జనశ్రుతి)

ఓం

శ్రీః

# నారాయణశతకమ్

(లఘుటీకతో)

( తెలుగు మూలము :: పోతనరచితం అని జనశ్రుతి.)

మా తల్లిదండ్రులు, కథాశేషులైన

జోగమ్మ సుబ్బారావు వారల

స్మృత్యర్థము సమర్పితము

శక 1946- క్రోధి - ఆశ్వయుజ - శుక్ల ప్రతిపత్తు.

02-10-2024

రచయిత

మార్కణ్డేయప్రసాద్

ఆంధ్రరైపీఠ విశ్రాంతాధికారి

101, ప్రైమ్ ఎంక్లేవ్ , అలకాపురి.

భాగ్యనగరము - 500035

చరవాణి సంఖ్య – 9440260163

తెలుగు మూలము :: బమ్మెర పోతన ( అని జనశ్రుతి)

## విజ్ఞాపనమ్

ప్రసిద్ధానాం కేషాంచిదాంధ్రశతకానాం సంస్కృతానువాదం రచయితు ముదిస్య, తదనుసారం, నారాయణశతక మేత చ్చానువక్తు మారబ్ధం. నారాయణేతి ప్రతిపద్యాంతపదాత్ మకుటాత్, అస్య నారాయణశతకమితి నామ. ఆంధ్రమహాభాగవతస్య కర్తా ప్రసిద్ధః పోతనకవిరేవాస్య శతకస్య కర్తేతి జనశ్రుతిః. కావ్యాంతగద్యే చ తథ్యై వాస్తి ( శతకకావ్యానాం అంత్యగద్యం న దృశ్యతే.). బాల్యే మమాపి అయమేవ విశ్వాసః.

ఆధునికానాం న విజ్ఞాతం నామ, శతకైరేవ కృతవిద్యారంభాణాం మాదృశానాం తదానీంతనానాం తు, ఇదం శతకకావ్యం సుపరిచితమేవ. కృష్ణశతకం , సుమతిశతకం , వేమనశతకం, కుమారశతకం , కుమారీశతకం , దాశరథిశతకం , భాస్కరశతకం, నరసింహశతకం, ఇత్యాదీని శతకకావ్యాని అస్మాకం బాల్యకాలే గురవో వృద్ధాశ్చ బాలైః పాఠయంతి స్మ.

బాలానాం యథా, తథా వృద్ధానాం చ పఠనే ప్రసిద్ధేషు శతకేషు ఇదం నారాయణశతకం చైకతమమ్. పూర్వం, భక్తిశతకేషు, దేవకీనందనశతకస్యేవ అస్యాపి అగ్రపీఠం. అస్మిన్ స్థితం పద్యం, 'ధర సింహాసనమై...' ఇత్యాది యస్య న కంఠగతం తాదృశో నిరక్షరాస్యో ఽపి తదా అలభ్యః, యదా అధునా తాదృశో విద్యావాన్ విద్వానపి విరళః. . అస్య శతకస్య తత్కాలికప్రాచుర్య మధునా వక్తు మసాంప్రతం.

అస్య పరిశీలనాత్, ఇదం పోతనకవేః రచనమితి మమ న ప్రతిభాతి.

పోతకవేః 'సర్వము న్నతని' ఇతివత్ అచ్ఛరద్రుతద్విత్వా దుపరి, బహూనా మన్యేషాం దుఃసంధీనాం చ అపశబ్దానాం చ, అనన్వితప్రాయవాక్యానాం చ, అస్మిన్ విద్యమానత్వాత్, తాదృశో భాషాధికారీ ఏతాదృశం కథమరచయ దితి మమ భావః.న కేవలం శబ్దదోషాణాం హేతో రేవ, రచనారీత్యా చ ఇదం పోతనకవేః రచనమితి న భావ్యతే. భక్తిరసభరితే రచనే పోతనకవేః రీతిః కథం వర్తత ఇత్యస్య భాగవతమేవ సాక్షి. తాదృశీ రీతి రస్మిన్ న దృశ్యతే. పోతనార్యస్య హస్తాక్షరవత్ భాసమానః అంత్యానుప్రాసః అస్మిన్ మృగ్యప్రాయః.. అన్యచ్చ, అస్మిన్ శతకే 97 తమే పద్యే, 'అపరాధంబులు...' ఇత్యాదౌ, '... ధర్మపురి లక్ష్మీనాథ నారాయణా' ఇతి స్పష్టమస్తి. తతః, ధర్మపురిసమీప-నివాసీ వా, ధర్మపురివిష్ణు (నరసింహ) భక్తో వా, కోపి పోతననామకకవిర్వా అన్యో వా అస్య రచయితా భవతీతి మమ అభిప్రాయః. ఇయం ధర్మపురీ ఆధునిక తెలంగాణరాష్ట్రే జగిత్యాలసమీపవర్తినీ ధర్మపురీ వా కాచిదన్యావేతి శంకయా, ధర్మపురీనివాసినం డాక్టర్ శ్రీ గుండి శ్రీనివాసమహోదయాన్ అపృచ్ఛమహం. తే చ, ధర్మపురీమాహాత్మ్య మిత్యేకస్మిన్ గ్రంథే ( స్థలపురాణ వాచిని స్యాత్), పోతనార్యో ధర్మపురీం ప్రాప్య, తత్ర దేవాలయే నారాయణశతక మాశు న్యగదదితి తత్రత్యకథిత మైతిహ్య ముదాహృతమితి పర్యజ్ఞాపయన్. శతకకవిచరిత్రలేఖకా శ్చ ఇదం పోతనస్య రచన మిత్యేవ అలిఖన్. తత్, అస్య కర్తా పోతనార్య ఇత్యేవ ప్రబలో జనవిశ్వాసః . కేచిత్పూర్వపండితా ఇవ సమగ్రాంధ్రసాహిత్యచరిత్రస్య రచయితా ఆరుద్రపండితోపి, ఇదం పోతనకృతం న భవితు మర్హతీత్యేవ అభిప్రాయం వ్యక్తమకరోత్. కథమపి, కవే ర్విషయాత్

కావ్యస్య విషయో స్మాకం ముఖ్యతర స్తతః కోస్య కవిరితి చర్చాయా విస్తరేణాలం.

శతకాదికావ్యేషు, తత్రాపి భక్తిరసరచనేషు, భాషాయా అపి భక్తిభావ ఏవ అగ్రగణ్యతరః. అతః, భాషాదోషవిషయం పరిత్యజ్య, భక్తిదృష్ట్యా అనుశీలిత శ్చే దిదం నారాయణశతకం ప్రముఖభక్తిశతకేషు ఏకతమమితి వక్తుం న సందేహస్యావకాశః . అస్య స్థానం ఉన్నతమేవ. తెలుగురాష్ట్ర వ్యాప్తిమత్సు శతకేషు ఇదమప్యేకతమమ్. ధారాశోభితాని, భావసుందరాణి, పద్యాని అస్మిన్ నైకే సంతి.

భక్తిరసపూరితరచన మితి చ, ' నారాయణ!' ఇత్యస్య మకుటం అనువాదస్య అనుకూల మితి చ, బాల్యాధీతశతకానా మేకమితి చ, ఇదం అనువక్తుం ఆరబ్ధం మయా. 1926 తమ వర్షస్య వావిళ్ళసంస్థాముద్రితస్య పుస్తకస్య పాఠం మూలం స్వీకృతమ్. యథాశక్తి కృతే స్మిన్ కే పి దోషాః దృష్టా యది, సదయం పరిజ్ఞాపయతేతి విజ్ఞేభ్యో మమ విజ్ఞాపనం .

మమ అన్యైర్గ్రంథైః సహ గ్రంథమముం చ మమ జగద్వేదికాయాం న్యక్షిపమ్. www.vyshnavikrishnamemorial.in ఇత్యత్ర పశ్యత.

**మార్కండేయప్రసాదః** **భాగ్యనగరే,**

**శా.శ.1946. క్రోధిని,ఆశ్వయుజే,శుక్లపక్షే,ప్రతిపది తిథౌ. 02-10-2024.**

## విజ్ఞాపనము

బాగా వ్యాప్తిలో ఉన్న కొన్ని తెలుగు శతకాలను సంస్కృతంలోనికి అనువదించాలని కలిగిన ఉద్దేశం ప్రకారం, ఈ నారాయణశతకాన్ని కూడ అనువదించ దలచుకొన్నాను. అన్ని శతకాలలాగే ప్రతిపద్యం చివర ఉన్న మకుటపదాన్నిబట్టి, దీనికి నారాయణశతకం అని పేరు వచ్చింది. దీనిని భాగవతకవిగా ప్రసిద్ధుడైన పోతన వ్రాసాడని జనశ్రుతి, గద్య కూడ అలాగే కనబడుతుంది ( శతకాలకు విడిగా గద్య వ్రాసుకోవడం అరుదు.). బాల్యంలో నా నమ్మిక కూడ అదే.

ఇప్పటి తరం వాళ్ళకు తెలియదుగాని, శతకాలతోనే తొలి చదువు మొదలయ్యే మా తరం వాళ్ళకు ఈ శతకం సుపరిచితమే. ఆ కాలంలో కృష్ణశతకం , సుమతిశతకం , వేమనశతకం, కుమారశతకం , కుమారీశతకం , దాశరథిశతకం , భాస్కరశతకం, నరసింహశతకం, మొదలైన శతకాలను పిల్లలకు పెద్దలు నేర్పే వాళ్ళు.

పిల్లలేకాక పెద్దలు కూడ చదువుకొనే శతకాలలో ఈ నారాయణశతకం ఒకటి. ఒకప్పుడు భక్తిశతకాలలో, దేవకీనందనశతకంతోపాటు దీనికి కూడ పెద్దపీట. దీనిలో ఉన్న పద్యం, 'ధర సింహాసనమై...' అన్నది నోటికి రాని నిరక్షరాస్యుడు ఉండటం కూడ ఆ కాలంలో అరుదు, అది వచ్చిన పండితుడు కూడ దొరకటం ఈ కాలంలో అరుదు. అప్పటి దీని ప్రాచుర్యాన్నిగురించి ఇప్పుడు వేరుగా చెప్పనక్కరలేదు.

దీనిని కొంత పరిశీలించినమీదట, దీనిని పోతన రచించాడని నాకు మాత్రం అనిపించ లేదు. పోతన్నగారు వాడిన 'సర్వము న్నతని' వంటి అచ్చరద్రుతద్విత్వాలే కాక, పెక్కు ఇతర దుస్సంధులు, దుష్టశబ్దాలు, అనన్వితప్రాయవాక్యాలు, ఉన్న దీనిని అంతటి భాషాధికారి ఐన పోతన వ్రాసి ఉంటాడని తోచదు. కేవలం దోషాలే అని కాదుకాని, రచనారీతినిబట్టి కూడ ఇది పోతన రచనగా కనబడదు. భక్తిరసపు వ్రాతలలో పోతనగారి చేయి ఎలా నడుస్తుందో మనకు భాగవతమే చెపుతుంది. ఆ పోకడ ఈ శతకంలో అంతగా కానరాదు. పోతనగారి చేవ్రాలువంటి అంత్యానుప్రాసం దీనిలో మృగ్యప్రాయం . ఇంకొకటి - ఈ శతకంలో 97 వ పద్యమైన , 'అపరాధంబులు...' అన్న దానిలో, '... ధర్మపురి లక్ష్మీనాథ నారాయణా' అని ఉన్నది. దానినిబట్టి దీనిని రచించినది ధర్మపురి ప్రాంతనివాసి కాని, ధర్మపురి విష్ణు(నరసింహ) భక్తుడైన ఒకానొక పోతననామకకవిగాని, మరొకరో కాని, ఐ ఉండవచ్చని నా ఊహ. ఈ ధర్మపురి ఇప్పటి తెలంగాణలోని జగిత్యాల దగ్గరి ధర్మపురియో మరొకటో అనే అనుమానంతో ధర్మపురి స్థానికులైన డాక్టర్ శ్రీ గుండి శ్రీనివాస్ గారిని అడుగగా, ధర్మపురీమాహాత్మ్యము అనే ఒక పుస్తకంలో, పోతనగారు ఈ ధర్మపురికి వచ్చి అక్కడి దేవాలయంలో ఆశువుగా నారాయణ శతకాన్ని చెప్పినట్లు తత్రత్యులు చెప్పుకొనే ఐతిహ్యం ఉదహరించబడ్డదని తెలిపారు. శతకకవుల చరిత్రకారులు కూడ పోతన రచనగానే వ్రాసారు. కనుక, దీని కర్త పోతన అనియే ప్రబలమైన జనవిశ్వాసం. కొందరు పండితులలాగే ఆరుద్రగారు కూడ, ఇది పోతన రచన కాదేమో నన్నట్లే మొగ్గారు. ఏదేమైనా, కవి

వివరాలకంటె కావ్యవిషయం మనకు ముఖ్యం కాబట్టి, ఈ కవి ఎవరో అన్న దానిమీది చర్చ చాలు.

శతకాదులలో, అందున భక్తి రచనలలో, భాషకంటె భక్తిభావం ముఖ్యతరం కనుక, భాషాదోషాల విషయం వదలివేసి, భక్తిదృష్టితో చూస్తే, ఈ నారాయణశతకం భక్తి శతకాలలో మేటి అని చెప్పటానికి సందేహం లేదు. దీని స్థానం ఉన్నతమైనదే. తెలుగునాట వ్యాప్తి గల శతకాలలో ఇది ఎన్నిక కెక్కినదే. ధారాశోభితాలు, భావసుందరాలు, ఐన పద్యాలు దీనిలో పెక్కు.

భక్తిరసపూరితమైన రచన అని, మకుటం అనువాదానికి అనువుగా ఉంటుందని, చిన్నపుడు చదువుకొన్న శతకాలలో ఒకటి అని, దీని అనువాదం మీద దృష్టి పడ్డది. 1926 నాటి వావిళ్ళవారి ముద్రితపుస్తకాన్ని ఆధారం చేసుకొని, యథాశక్తి చేసాను. స్పష్టతకోసం అక్కడక్కడ కొంత విస్తృతి ఆవశ్యకమైనది. దీనిలో ఏవైన దోషాలు దొరలితే తెలియ జేయుడని విజ్ఞులకు నా విజ్ఞాపనం.

నా ఇతరరచనలతోపాటు దీనినికూడ నా జగద్వేదికలో (వెబ్ సైట్) ఉంచాను. www.vyshnavikrishnamemorial.in లో చూడండి.

**మార్కండేయప్రసాద్.** **భాగ్యనగరం,**

**శా.శ. 1946, క్రోధి ఆశ్వయుజ-శుక్ల-ప్రతిపత్తు. 02-10-2024.**

# నారాయణశతకంలో చూడదగ్గ కొన్ని విషయాలు.

## భాషాసంబంధివిషయాలు

కొన్ని చోటులలో నాకు అర్థం స్పష్టం కాలేదు, ఐనంతవరకు ఐనట్లు అనువాదం వ్రాసాను. నిజ్ఞులు తెలపటం తటస్థించినప్పుడు సవరిస్తాను.

1. మందార + అంభోరుహ = మందారాంభోరుహ. సంబోధనాంతం మీద సంధి. ఇది దుస్సంధి. తెలుగులో ఉండదు.

'కళాధారోరుసంపత్సుధాపారావారవిహార' అంటే భావం నాకు స్పష్టం కాలేదు. కళాధ(ధా)రుడైన చంద్రుడనే సంపత్తిగల పాలసముద్రంలో విహరించే వాడా! అని కావచ్చునా!

2. జడుడన్+అజ్ఞుడ = జడుడన్నజ్ఞుడ ( స్వరం ముందు నకారానికి ద్విత్వం. ఇది భాగవతంలో కనబడుతుంది.). ' ...డ నైకజిహ్వుడ' అని ఉన్నది. అంటే, 'ఎన్నో నాలుకలు కలవాడను.' అని. ఇంతకు ముందు ఆదిశేషుడి ప్రసక్తికలిగిన సందర్భాన్నిబట్టి, ఇది '...డన్, ఏక జిహ్వుడ' అని పాఠమేమో! నేను ఇదే తీసుకొన్నాను. లేదా, 'నైకజిహ్మడ = అనేక రకాల వక్రుడను.' అని ఐనా కావచ్చు, చెప్పలేము.

3. ఎడలన్+ఏ = ఎడలన్నే.

4. గుఱుగణ్బు = గుఱు-కణుపు . చెరకుకు ఉన్న దోషం అని తెలుస్తూనే ఉన్నది కాని,గుఱు అన్న దీని భావం ఏమిటో? యోగంబె=మంచిదే /యోగ్యమే.

5. శక్యంబే= శక్తమే. కుశలి+ఏ?=కుశలే? (=కుశలియే?).

6. నించినస్+ఇతర = నించినన్నితర. 'బేతే కరాటంబు ' - బేతే అంటే ' వట్టి' అనేనా? నాకు నిఘంటువులో బేతే/ పేతే అన్న ఆరోపం దొరకలేదు.కన్నడమా?

7. ఆరస్+అచల = ఆరన్నచల.

11. జగత్కారుణ్య. పదం విశిష్టంగా ఉంది.

12. అత్యంతసామర్థ్యులై = అత్యంతసమర్థులై. భ్రమరీదండము= కవ్వము. ఈ అర్థంలో ఈ పదాన్ని చూడటం ఇదే మొదటి సారి.

13. డాగి+ఉన్న = డాగున్న. క్త్వార్థేకారసంధి.

14. హేమకశిపోద్దండ - హేమకశిపూద్దండ అని ఉండాలి.

15. మహియుస్ + ఆకసముస్ = మహియున్నాకసముస్ .

'ఒక పదగ్రస్తంబుగా' = ఏకపదగ్రస్తంబుగా- ఇక్కడ, వైరిసమాసమో, ఏకదేశాన్వయమో తప్పదు. విహరించి+ఇంద్ర= విహరించింద్ర.

'ఇంద్రవిరించిశంకరమహావిర్భూతి దివ్యాకృతి' - దీనికి వివరణ ఎలానో! మూలభాగవతంలో ఈ సందర్భాన్నిబట్టి చూస్తే, ఇది విశ్వరూపం, అంటే, అందరు దేవతలూ ఇమిడి కనబడే రూపం అని కావచ్చు.

16. ఇరువయ్యొక్కటి మారు = ఇరువై/ఇరువది యొక్కమారులు.

18. కృష్ణుకగ్రజుడు= కృష్ణునకు+అగ్రజుడు. బలరాముడు ధేనుకుడిని చంపినట్లు కవి వ్రాసాడు కాని, బలరాముడు చంపింది ప్రలంబుడిని. ధేనుకుడిని చంపింది కృష్ణుడు. 57 వ పద్యంలో అలాగే చెప్పాడు. నేను అనువాదంలో ప్రలంబుడు అనే తీసుకొన్నాను.

21. ప్రతతులస్+ఎన్నంగ = ప్రతతులన్నెన్నంగ, చయముస్+ఆరంగ =

చయము న్నారంగ. అరుదారస్+ఉదయించు = అరుదారన్నుదయించు.

అడగుస్+అన్నారికేళ = అడగున్నన్నారికేళ.

22,23. పద్యం అంతా సంబోధనశబ్దాలు, చివర ఒక చిన్న వాక్యం.

24. ...పుట్టింతు...., ప్రోతు....,చెరుతు....,నిలుతు.. మంచి అంత్యానుప్రాసం.

26. 'ప్రభవంబైన విరించిఫాలజనితప్రస్వేదసంభూతుడై' అన్నచోట, ప్రభవంబైన అనే మాటకు విరించి అనే మాటతోమాత్రమే అన్వయం.

31.తగిలి+ఉండు=తగిలుండు. పూర్వార్థవిషయానికి ఉత్తరార్థంలో సమర్థనం. భాస్కరశతకంలో లాగా.

33. ' కలుషాగాధ....'. ఇది దాదాపు, 'కలితాఘౌఘు....' అనే 103 వ పద్యమే. ఘోరాత్మయుస్- ఘోరాస్యముస్ కావచ్చేమో! ఘోరాత్మ అంటే నీచమైన దేహం అని భావం స్ఫురిస్తున్నది. 103 లో 'దేహంబు' అని స్పష్టంగానే ఉన్నది.

36. భోగములకుస్+ఉత్పత్తి = భోగములకున్నుత్పత్తి. ఉనికి స్థానము అన్నచోట, కి గురువు కాదు. కాని, ఇక్కడ తప్పక గురువుగానే తీసుకోవాలి.

37. 'కర్మవిషజ్వాలసుధాంశుగామృతతుషారవ్రాతపాథోధిమూర్తివి '- అని ఒక సమాసం. ఇక్కడ జ్వాలా అని ఉండాలి కదా! 'సుధాంశుగామృత ...' అన్నచోట, సుధాంశుగ అంటే ఏమిటి, ఈ మొత్తానికి వివరణ ఏమని? 'మూర్తివి' అని మధ్యమపురుష ఎలా వచ్చింది?

38. పాటింపుచుస్+ఉండ = పాటింపుచున్నుండ.

39. హరునిస్+అద్రిజ = హరునిన్నద్రిజ. గుహుస్+ అయ్యంబరీషు = గుహున్నయ్యంబరీషు.

41. మందస్మేరము - స్స్మేరము అంటేనే మందహాసముఖం.

43. కృష్ణమ! = కృష్ణమ్మ! ఇది కృష్ణుడి ముద్దు పిలుపు. ముద్దుకృష్ణమ్మ, చిన్ని కృష్ణమ్మ, అని కూడ.

44. పల్లెందాడుచు = పల్లె+అందు+ఆడుచు . పల్లెం బాడుచు అని పాఠమేమో!

46. కందర్పసంపన్నాఖ్యంబు = ? '...నాట్యంబు' అని ఐ ఉండవచ్చా!

ఇక్కడ ఎవరి 'క్రోలుట'లు ? 'గోపికలవి. అని అర్థం చేసుకోవాలి.

'కన్నుల ముంచి క్రోలుటలు' అనేది మంచి అచ్చ తెనుగు ప్రయోగం.

48. పీలీపింఛం - పీలి అంటే పికిలి పిట్ట, దాని తోక కుచ్చు పీలీపించం,

పీలి అనేది తెలుగు మాట. పీలీపింఛము అనేది వైరిసమాసం ఔతుంది.

49. '..ఐ', '...సంధించి' - ఈ రెండు అసమాపకక్రియలు, కృష్ణుడు కర్తృపదం. కర్మపదం లేదు. వాక్యం అసమాప్తంగా ఉన్నది. '...వర్ణింతు' అని కవి వాక్యంతో పద్యం ముగుస్తున్నది.

50. బయల్ ముట్టగా, చిందుల్ ద్రొక్కగా - ఇవి అందమైన అచ్చతెనుగు పలుకుబడులు.

51. కసటుల్ సేయగ = గేలి/నింద చేయగా. కసటు= మాలిన్యము అని నిఘంటువులు. మంచి తెలుగు పదం.

52. గీపెట్టు - మంచి అచ్చతెనుగు పలుకుబడి.

53. మొలకస్ నవ్వులు = మొలకనవ్వులు . మంచి అచ్చతెనుగు పదబంధం. మురళీనాట్యంబు అని అన్నాడు కవి. మురళీగానంబు అని ఉంటే మేలు. 'నా' - యతిస్థానంలో.

54. మా-పాలస్(=పాలతో) -మాపు-ఆలస్ (=ఆవులలో)-మా పాలస్(=పాలిటి). మంచి అచ్చతెనుగు విరుపు. చేమకూర వెంకటకవిని గుర్తుకు తెచ్చేది.

55. మరియుస్+ఒక్క =మరియున్నొక్క .

56. అలుగుల్వారగ, పాదులు గట్టి – మంచి తెలుగు పలుకుబడులు.

57. బూతకి = రాకాసి= పూతన. వెళ్ళించి = వెడలించి - వ్యావహారికం. బండి దానవుడు=శకటాసురుడు. ఈ పదం బాగుంది. ధేనుదనుజుడు = ధేనుకాసురుడు.

58. చెవ్లు = చెవులు. చెవ్లకుస్_అసలారంగ = చెవ్లకున్నసలారంగ. 'నీ పాదసుపూజితాదియుగము హస్తాబ్జయుగ్మంబునస్ ఇంపొంద' వలె. భావం తెలుస్తూనే ఉంది కాని, సరసమైన వివరణ ఎలా?

60. చల్లస్ జల్లని చూపు = చల్ల చల్లని చూపు. నిక్కమైన అచ్చతెనుగు పద బంధం. చల్లుంబోరు. ఒక క్రీడ పేరు. రెండూ మంచి తెలుగు పలుకుబడులు.

61. గొడ్డుపోవుట, ఈచపోవుట – ఇంపైన చక్కని అచ్చతెనుగు నుడికారాలు.

62.గజస్నానంబు - మంచి నుడికారం. అటవీమధ్యంబులో ఏడ్పు = అరణ్య రోదనం అన్నదానికి విస్తృత రూపం. బూడిదలలోనస్ వేల్చు నెయ్యి = 'భస్మ హవ్యములు', 'బూడిదలో పోసిన పన్నీరు', అనే వాటికి భంగ్యంతరం.

63. చిలికినస్+ఆ నీట = చిలికినన్నా నీట.

65. తుదిస్+ఆ = తుదిన్నా. 'భక్తివైభవమహాసంకాశ'- ఇది ' భక్త ...' కావచ్చేమో! ' భక్తుల వైభవం అనే సంకాశం (=ప్రకాశం) ఉన్నవాడా!' అనే అర్థంలో.

66. భావంబునస్+అనయంబుస్ = భావంబున న్ననయంబుస్.

67. హరిభక్తిభేషజునకుస్ అని ఉన్నది. సందర్భాన్ని పట్టి చూస్తే, హరిభక్తి పట్టని/గిట్టని వాడు అని తెలుస్తున్నది. కాని, వివరణం ఎలా? ఐతే, నీ,మీ అని హరినే ఉద్దేశిస్తూ మధ్యమపురుషలో ఉన్న వాక్యాలలో, 'హరిభక్తిభేషజునకుస్' అని ప్రథమపురుషలో 'హరి' అనటం ఏమంత బాగా లేదు. పూర్వార్థ విషయానికి ఉత్తరార్థంలో ఒక సమర్థన ఉన్నదిగాని, సారస్యం తక్కువ. చివరలో 'కృపాంభోజాక్ష' అనేది అపపాఠమేమో అని సంశయం. 'కృపాంభోరాశి / సితాంభోజాక్ష' అనో మరొకటో ఐ ఉండవచ్చు.

68. అంతరాళము=అంతరంగం/ మనసు అనే అర్థంలో. లేదా,భవ్యాంతరంగంబు అని ఉంటే, పరిష్కర్తలే ఇలా పొరబడ్డారో!

భక్తిస్+అనుష్ఠింపు= భక్తిన్ననుష్ఠింపు. వాకట్టు-అచ్చమైన తెలుగు పదబంధం.

69. 'నీ పాపార్ఘ నారంభుడై' అని ఉన్నది. ఇది అచ్చుతప్పా? '...పాదార్చనా...' అని పాఠం కావచ్చు.

నిరసించి+ఏరికి = నిరసించేరికి. 'పరమానందనిషేధముల్ సమముగా భావించి' అని ఉన్నది. ' ... విషాదముల్..' కావచ్చేమో!

71. ఎరుకయుస్+ఒప్పు = ఎరుకయున్నొప్పు. ఆకాంక్షదూరత్వముస్= ఆకాంక్షాదూరత్వము. ధరలోనస్+ఇవి = ధరలోనన్నివి.

72. 'వే తెల్పి' అని ఉన్నది. 'తెల్సి (=తెలిసి )' అని కాని, ' తెల్వి (= తెలివితో)' అనికాని, ఉండేదేమో! చెప్లు, చెప్లు అని వ్రాసినట్లే తెల్సి అని వ్రాసాడేమో కవి! ' కోరువారు' అనే పదానికి దేనితో అన్వయం? దీనిలో చెప్పదలచిన విషయం

చాల బాగున్నది, కాని చెప్పిన తీరు సరసంగా లేదు. వెరవొప్పన్, ఒగిన్, వే, తగన్,సరిన్, వెసన్ - ఇవి జల్లి పదాలు. సంసారమాతుఃపయోధరదుగ్ధంబులు - ఇది అలుక్సమాసమా?

73. మహావేల్పు - వైరిసమాసము. శ్రీరంగ అనే సంబోధన గుర్తించదగ్గది. భక్తిన్+అనుష్ఠిమంపుచున్+అమరన్+అన్న... = భక్తి న్ననుష్ఠింపుచు న్నమర న్నన్న... అరుగున్+ఆ =అరుగున్నా మీద.

76. కల్గి+ఉండు=కల్గుండు. అలరన్+అంబు=అలరన్నంబు. తగన్+ఇల= తగ న్నిల .

78. వెలయున్+ఆ = వెలయున్నా.

79. 'నిత్యానందవియోగులై...'. ఈ పద్యం, సర్వేశ్వరశతకంలోని '... ఖలులై...' అనే దానితో ఆపాదమస్తకం పోలిక కలిగినది. ఇలాగే, తరువాతి పద్యం 80 వది.

80. 79 వ పద్యంలాగ, ఈ పద్యం కూడ సర్వేశ్వరశతకంలోని '... ఘన భోగాస్పదులై...' అనే పద్యంతో ఆద్యంతం పోలుతూ ఉన్నది. కారుణ్యులై = కారుణికులై, ధనకీర్తిప్రదులై = ధనకీర్తిమంతులై. మాన్యస్థులై = మాన్యులై. ఒనరన్+ఒప్పెడు = ఒనరన్నొప్పెడు. పదరుచుల్ +ఊహించు = పదరుచుల్ యూహించు. విసంధి.

83. బలుకర్మాయత – వైరిసమాసము.

84. మమహంకారవికార..... = మమకారాహంకార..... . '... విహారవక్షలలితా' అని ఉన్నది. వక్షోలలితా అని ఉంటే మెరుగు.

86. సూనృతంబు అన్న తరువాత మరల సత్యమున్ అని చెప్పనక్కరలేదు.

శీలముస్+అతి = శీలమున్నతి. కరముస్+అధ్యాత్మ = కరము న్నధ్యాత్మ.

సర్వజీవహితముస్ = సర్వజీవహితత్వముస్.

88. సంపాద్యుండు = సంపాదకుడు. దాసదాసి = దాసదాసుడు.

90. '... సద్భక్తభయానకప్రకరసత్ప్రాకట్య...' = భక్తులకు భయాన్ని కలిగించే వాటియందు గొప్ప ప్రకటత్వం ఉన్నవాడా! = భక్తులకు భయకారణాలయందు వెలువరింపు గలవాడా!/కనబడే వాడా!

91. ద్రౌపది+అయ్యెడ = ద్రౌపదయ్యెడ. శరణ్యము= శరణము.

92. గ్రీవుడు యూశ్వరాఖ్య – విసంధి. జప్యంబు(విశేషణం) = జపంబు(విశేష్యం). '... నీలగ్రీవముఖాబ్జభాస్కర...' - ఇక్కడ, '... ముఖాబ్జ...' కావచ్చు.

93. చెవ్డు = చెవుడు= చెవిటి.

94. వెలయస్+ఆజ్య = వెలయన్నాజ్య .

97. విపరీతంబుగ = చాలా (వ్యావహారికం). దండధరుకుస్ = దండ ధరునకుస్. కట్టి+ఈక = కట్టీక. ఈ పద్యంలో ధర్మపురి లక్ష్మీనాథ! అన్న సంబోధన ఉన్నది. పోతన ధర్మపురి దేవాలయంలో ఆశువుగా నారాయణ శతకాన్ని చెప్పినట్లు ఐతిహ్యం ఉన్నదట. చెప్పి ఉండవచ్చు. అది ఈ శతకము కాదేమో, మరొకటేమో అని నాకు సందేహం.

98. తల్లిందండ్రియు = తల్లియు తండ్రియు.

99. నరసింహా!+అచ్యుత! = నరసింహాచ్యుత! -( సంబోధనపదం మీద సంధి.). ఇలాంటిదే ఈ పద్యంలో ఇంకొకటి - జగత్త్రాత! + అహితల్ప! + అంబుజోదర ! = జగత్త్రాతాహితల్పాంబుజోదర!

100. '... కావించు లక్ష్మీశ' – ఈ సమాసంలో ఈశ పదం లక్ష్మీపదంతో మాత్రమే అన్వయిస్తుంది. అలాగే, '... జేసిన ...నాభిపంకజ!' = '... జేసిన నాభిపంకజము గలవాడా!.'. భాగీరథీ పడతిస్ - వైరిసమాసము.

101. పుణ్యసుతీర్థసేవఫలముల్ = సేవయొక్క ఫలముల్. ఇది తెలుగు షష్ఠి. కాకపోయినట్లైతే , సేవాఫలముల్ అని రావాలి. విజ్ఞానముస్+ఉపవాస = విజ్ఞానమున్నుపవాస. ఫలముల్ ఒప్పార = ఫలముల్ యొప్పార – విసంధి. వేయుస్+ఏల = వేయున్నేల. 103. ప్రేమంబునస్+ అలరస్+ఎవ్వని = ప్రేమంబున న్నలర న్నెవ్వని .

104. ప్రాప్తి+అయ్యె = ప్రాప్తయ్యె. శతాంధ్రాఖ్యకావ్యము = శతకం అనే తెలుగు పేరుగల రచనను. ఇది, ' శతాఖ్యాంధ్రకావ్యము' అని ఐ ఉండవచ్చు. అప్పుడు, 'శతం'=శతకం అనుకొంటే, 'శతకం అనే పేరున్న తెలుగు రచన' అనే వివరణ ఇంక కొంచెం బాగా ఉంటుంది. ఇక్కడ కవి వివరించిన పద్యసంఖ్యావిభాగం ఇలా ఉన్నది. ఆదిమం -10 పద్యాలు, అవతారం -10 పద్యాలు, రూపము- 10 పద్యాలు, నామము- 10 పద్యాలు, కృష్ణావతారము-20 పద్యాలు, జ్ఞానము-20 పద్యాలు, మోక్షము-20 పద్యాలు, మొత్తం 100 పద్యాలు. మొదలు ముగింపు కలిసి ఐదు. అన్ని కలిపితే 105. వీటిలో 33 వది 103 వదిగా పునరుక్తి. కాబట్టి మొత్తం 104 పద్యాలని లెక్క తేలుతుంది. 101, 105 ఈ రెండు కూడ అధికపద్యాలుగా ఒకచోట కనబడుతున్నాయని వంగూరి సుబ్బారావుగారు వ్రాసారు. అలా ఐతే మొత్తం పద్యాలు 102 ఔతాయి . శతకంలో 100, మొదలు ముగింపులుగా 2.

105. శ్రీ+ఆది = శ్రీయాది. ఈ సంధి తప్పేకాని, ' శ్రీ యాంజనేయం ...' అని ఆంజనేయదండకంలో ప్రసిద్ధంగా విన్నదే. ఒక పెద్ద పండితుడు, ఆంధ్రభాషా సంజీవని అనే పేరుతో ఒక పత్రికను పెట్టి, దాని పేరును తొలి పుటల మీద, ' శ్రీ యాంధ్రభాషాసంజీవని' అని ముద్రించేవాడట. ఆయనకు ప్రత్యర్థి, ఆయనకు తీసిపోనివాడు, ఐన మరొక గొప్ప పండితుడు దానిని ఆక్షేపిస్తూ, ' శ్రీ అను శబ్దము విశేష్యమా! విశేషణమా! విశేషణమైనచో అర్థమేమి? శ్రీయాంధ్ర అన్న సంధి ఎట్లు సాధువు?' అని తూర్పారబట్టాడు. ఆ ఇద్దరు పండితుల వైరం పక్కన పెడదాం. ఇక, ఇలాంటివి దాటుకోవటానికే కాబోలు మనవాళ్ళు శ్రీ ప్రక్కన ఆంధ్ర వచ్చినప్పుడల్ల, ఆ రెండిటికీ మధ్యలో 'మత్' ఎక్కించి, శ్రీమత్ అని చేర్చి, శ్రీమదాంధ్రమహాభారతము అని, శ్రీమదాంధ్రమహా భాగవతము అని, వ్రాస్తారు.

## భావసంబంధివిషయాలు

కొన్ని పద్యాలలోని వాక్యాలలో అన్వయం చాల అస్పష్టంగా ఉంటుంది.

4. భాస్కరశతకంలోలాగ, పూర్వార్థంలో చెప్పిన దానికి ఉత్తరార్థంలో ఒక సమర్థనం.

5. భాస్కరశతకంలోలాగ, పూర్వార్థంలో చెప్పిన దానికి ఉత్తరార్థంలో ఒక సమర్థనం.

31. భాస్కరశతకంలోలాగ, పూర్వార్థంలో చెప్పిన దానికి ఉత్తరార్థంలో ఒక సమర్థనం.

35,36,37. ఉల్లేఖం.

45. పసిఁ గొంచుస్ - పసిఁ గొంచుస్ . మంచి అచ్చతెనుగు శ్లేష.

52. ఈ పద్యంలోని విషయం ఎక్కడిదో! గోవర్ధనం ఎత్తి పట్టుకొన్న కృష్ణుడితో, 'వాన చాల సేపటినుండి పడుతున్నది. నీ చేయి అలసిపోయింది. కొండను మా చేతులమీద ఉంచు.' అని ఎవరు అన్నారో! ఆయన చిరునవ్వుతో వదలితే ఎవరు హీనోక్తితో గీపెట్టారో, నాకు అర్థం కాలేదు. ఏదైన జానపద కథ దీనికి ఆధారమా!

56. నీవు చైత్రవిస్ఫురణానివి, నెలతలు తీగలు - అని అనటం చాల బాగుంది.

61. పూర్వార్ధవిషయానికి ఉత్తరార్ధంలో రెండు పోలికలతో సమర్ధనం. గజస్నానంబు - మంచి నుడికారం. అటవీమధ్యంబులో ఏడ్పు = అరణ్యరోదనం అన్నదానికి విస్తృత రూపం. బూడిదలలోనన్ వేల్చు నెయ్యి=భస్మహవ్యములు, బూడిదలో పోసిన పన్నీరు అనే వాటిని భంగ్యంతరంగా చెప్పటం బాగున్నది.

67. భాస్కరశతకంలోలాగ, పూర్వార్ధంలో చెప్పిన దానికి ఉత్తరార్ధంలో ఒక సమర్ధనం.

72. దీనిలో చెప్పదలచిన విషయం బాగున్నది, కాని చెప్పిన తీరు సరసంగా లేదు.

76. 'నీటికొలది తామర' అనే పదబంధానికి వివరణగా, '...అంబు మితంబులై సరసిలో నంభోరుహంబుల్ దగన్నిల నొప్పారెడు...' అని.

94. భాస్కరశతకంలోలాగ, పూర్వార్ధంలో చెప్పిన దానికి ఉత్తరార్ధంలో ఒక సమర్ధనం.

95. చెవ్లు = చెవులు.   నిర్వాహకక్ష్మాతలా  - దీనిని వివరించటం ఎలా?
97. ఈ పద్యంలో ధర్మపురి లక్ష్మీనాథ! అన్న సంబోధన ఉన్నది. పోతన ధర్మపురి దేవాలయంలో ఆశువుగా నారాయణశతకాన్ని చెప్పినట్లు ఐతిహ్యం ఉన్నదని డాక్టర్ గుండి శ్రీనివాస్ గారు తెలియజేసారు. అలా పోతనగారు చెప్పి ఉన్నా, అది ఈ శతకం కాదేమో  అని, మరొకటి కావచ్చేమో అని నాకు సందేహం. లేదా, ఆ సందర్భంలో పోతనగారు ఏవో కొన్ని పద్యాలు మాత్రం, 'సరదా'గా, చెప్పి ఉండవచ్చేమో!

కొన్ని పద్యాలలో అస్పష్ట/క్లిష్టభావసమాసాలు, క్లిష్టాన్వయవాక్యాలు ఉన్నప్పటికీ, ఈ శతకం లో చాల పద్యాలు మంచి ధారగల నడకతో  భేష్ అనిపిస్తాయి. ఉదాహరణకు - 1. శ్రీరామామణి.... 2. కడకుం బాయక...
3. నే నీ దాసుడ...  4. నెరయన్నిర్మల.... 7. మనమారన్...8. నీ పుత్రుండు...
9. బ్రహ్మాండావలి.... 10. ధర సింహాసనమై.... 22. దళదిందీవర....
23. జగదాధార.... 24. భూతవ్రాతము,,,, 27. పటుగర్భాంతర....
29. సర్వంబున్.... 30. గగనాద్యంచిత....  34... పరమంబై...
35. అధికాఘౌ ఘు. ... 36. పౌనరన్ముక్తికి .... 37. భవరోగంబుల....
39. 40. శ్రీకిన్.... 43. అన్నా...  45. కసవొప్పన్...47. పెరుగుల్ ...
48. కేలన్.... 50. రాణించెన్.... 53. లలితాకుంచిత..... 53.మాపాలన్...
56. లలితంబైన....  59. వ్వరకాళింది... 62. స్నానంబుల్ ...71.ఒరులన్...
74. సుతదార...78. కుల మెన్నం ...81.విదితామ్నాయ.  82. వెలయన్...
85. పరిపంథిక్రియ... 89. సతతాచారము...87. భవనాశిన్...

88. ధర గ్రామాధిపు.... 89. గణుతింపస్...91. ఏ భావంబున...
92. నీలగ్రీవుడు.... 95. నిను వర్ణింపని...96. నీవే తల్లివి..
98. చెల్లం జేసితి... 102. శ్రీ నారాయణ.... 105. నీ మూర్తుల్...

## ఇది పోతన రచనమేనా!

ఈ విషయాన్ని ఇంతకు ముందే తాకాను గనుక ఇక్కడ అనవసరమే. కొన్ని రచనలను ప్రసిద్ధులైన కొందరి పేరుకు అంటగట్టటం మన పూర్వులకు ఒక అలవాటుగా కనబడుతుంది. రచనకు గౌరవం వస్తుందనో, మరి ఏ కారణంవలననో అన్నది చెప్పలేము. చాముండికావిలాసం అనే పేరుతో ఒక తప్పుల తడకను నన్నయ పేరుతో చెల్లుబాటు చేసారు, మా నందవరశాఖలో కొందరు పూర్వులు. మా పెద్దలు ఈ విషయాన్ని నాకు చెప్పారు కూడ. ఆ పుస్తకాన్ని ఒక నలుబదేళ్ళ క్రిందట చూచినప్పుడు, నాకు నవ్వు ఆగలేదు. అంత నొంపుగా ఉన్నది అది. ఆదికవి అని పేరుపడ్డవాడికి అంటగట్టటానికి అంతకంటే మంచిదే దొరకలేదా హతవిధీ అనుకొన్నాను. అలాగే, ఒకానొక '...విజయము' అనే బూతుల బుంగను, ఎవరో కులవిద్వేషులు/ శాఖా విద్వేషులు, తెనాలి రామలింగడికి అంటగట్టారు. వాళ్ళు ఏదో స్వార్థంకొరకు అలా చేసి ఉండవచ్చు. ఇక, దేవకీనందనశతకాన్ని తిక్కన వ్రాసినట్లు చెపుతారుకాని, కాదని, వెన్నెలకంటి జన్నయ్య వ్రాసాడని, (అనుమాన ప్రమాణం మీదనే ) విజ్ఞుల అభిప్రాయం..

ఈ నారాయణశతకాన్ని కూడ, మంచి ధారగలిగి, భాషాధికారం సుంత

లొచ్చైన ఒకానొక భక్తకవి ఎవరో ( పోతన అనే ఆయనగాని, మరొకరుగాని ) వ్రాసి ఉంటాడని, గౌరవార్థమై ఆ రచయితగాని, నామసాదృశ్యంతో భ్రమ ప్రమాదాలవలన ఇతరులుగాని, దీనిని భాగవతపోతన పేరుకు అంటించి ఉంటారని, ఆ మహాకవి పోతన వ్రాసిన నారాయణశతకం ఉంటే వేరొకటి ఉన్నదేమో కాని, ఇది మాత్రం ఆయన రచన కాదని, నాకు అనుమానం. పోతన వ్రాసినది కాదని నాకు అనిపించిందని చెప్పినంత మాత్రాన, ఈ శతకానికి ఉన్న వాసిని నేను గుర్తించలేదని తలచవద్దు.

యథావాక్కుల అన్నమయ్య లాగా శతకకవులు అందరూ గనుక, తమ శతకాలలోనే తమ పేరులను, వాటిని వ్రాసిన సంవత్సరాలను కూడ చెప్పుకొని ఉంటే మన ఆంధ్రవాఙ్మయానికి ఎంత 'చారిత్రాత్మకమైన' మేలు జరిగి ఉండేదో కదా!

ఓం

**శ్రీః**

1 **శ్రీరామారుణపాణిమార్దవరసాస్వాద్యం ఫ్రిక ! శ్రీపతే!**
**నేత్రాసేచనకాకృతే! శ్రుతివచోభూమే! దయాంభోనిధే!**
**భక్తామర్త్యతరో! సరోజదళదృక్! బ్రహ్మణ్యవారావన!**
**క్షీరోదన్వదహీశతల్ప , హర మత్పాపాని  నారాయణ !**

శా. శ్రీరామామణి పాణిపంకజ మృదుశ్రీతజ్ఞపాదాబ్జ! శృం
గారాకారశరీర! చారుకరుణాగంభీర! సద్భక్తమం
దారాంభోరుహపత్రలోచన! కళాధారోరు సంపత్సుధా
పారావారవిహార! నా దురితముల్ భంజింపు, నారాయణా!

2 **మాహాత్మ్యం  తవ సంభవస్థితిలయాధీశస్య యత్నా చ్చిరాత్,**
**నిఃశేషం గదితుం సహస్రవదనే శేషే ఽ ప్యనీశే స్వయం,**
**కో హం మందమతి ర్నర స్తవ నుతౌ? సాకల్యత స్త్వాం కథం**
**స్తోతుం నామ మమైకయా రసనయా శక్తో ఽస్మి నారాయణ!**

మ. కడకుం బాయక వెయ్యినోళ్ళు గల యా కాకోదరాధీశుఁడున్
గడముట్ట న్వినుతింపలేక నిగుడన్ గ్రాలంగ నొప్పారు మి
మ్మడరన్ సన్నుతిసేయ నాదువశమే? యజ్ఞాని లోభాత్ముడన్
జడుఁడ న్నజ్ఞుడ నై(నే)కజిహ్వుఁడ జనస్తబ్ధుండ, నారాయణా!

3 **దాసో ఽహం తవ, పాలక స్త్వ మసి మే, తస్మాత్త్వదన్యానహం**
**న ధ్యాయామి న చ స్తవీమి చ, యథాశక్తి స్తువే త్వాం పరం,**
**భావత్కస్తవనే ష్వమీషు కతిచి ద్దోషాస్తు జాతా యది,**
**క్షంతుం నార్హసి కిం, పితేవ వచనం పుత్రస్య నారాయణ !**

శా. నే నీ దాసుఁడ నీవు నా పతివి నిన్నే కాని యొండెవ్వరిన్
ధ్యానింపం బ్రణుతింప నట్లగుటకు న్నానేర్చు చందంబునన్
నీనామస్తుతు లాచరించు నెడల న్నేతప్పులుం గల్గినన్
వాని న్లోఁగొనుమయ్య తండ్రి! విహితవ్యాపార నారాయణా!

4 **స్వచ్ఛత్వన్మహిమానుభావకథనే క్లృప్తేషు పద్యేషు మే,**
**దోషాః సంత్వపినామ, తాని నితరాం యోగ్యాని సంత్యేవ హి,**
**వక్రే వా దృఢపర్వకే , శకలితే దీర్ణే ఽపి పిష్టేఽపి వా,**
**నేక్షౌ తిక్తరసోఽస్తి, తన్మధురిమా నాపైతి నారాయణ !**

మ. నెరయన్ నిర్మల మైన నీ స్తుతికథానీకంబు పద్యంబులో
నొరుగుల్ మిక్కిలి గల్గ నేనియుఁ గడు న్యోగంబె చర్చింపఁగాఁ
గుఱు గణ్పైనను వంకబోయినఁ గడుం గుజ్జైనఁ బేడెత్తినం
జెఱకుం గోలకు తీపు గాక కలదే చే దెందు నారాయణా!

5 **పాణ్డిత్యం సముపేత్యచా ప్యనుపమం సర్వాసు విద్యాసు చ,**
**త్వాం యత్ స్థాపయతి స్థిరం మనసి తత్ జ్ఞానం, జనో నైతి చేత్,**
**నిత్యం చందనకాష్ఠభారవహనక్లేశాకులో గార్దభః**
**సౌరభ్యగ్రహణాసమర్థ ఇవ, స వ్యర్థో హి నారాయణ !**

మ. చదువుల్ పెక్కులు సంగ్రహించి పిదపం జాలంగ సుజ్ఞానియై
మదిలోఁ బాయక నిన్ను నిల్పఁదగు నా మర్మంబు వీక్షింపఁడే
మొదలం గాడిద చారుగంధవితతుల్ మోవంగ శక్యంబె కా
కది సౌరభ్యపరీక్ష జూడ కుశలే యవ్యక్త నారాయణా!

6 **త్వన్నామాకృతిసంస్తవోత్తమకథాకర్పూరపూర్ణం యది**
**శ్రేష్ఠః కావ్యకరణ్డకః స సుజనామోదాయ వేదస్తుత!**
**అన్యః కావ్యకరణ్డక స్తు విషయామోదైకవిస్తారకః**
**కామార్థాదికభృత్ , పతద్గ్రహసమో హేయో హి నారాయణ !**

మ. లలిఁ గబ్బంబు కరాట మివ్వసుధ నెల్ల న్మించెఁ బో నీకథా
వలి కర్పూరము నించిన న్నితరమౌ వ్యర్థార్థకామోదముల్
పెలుచం బూనిన యక్కరాటము తుదిన్ బేతేకరాటంబె పో
చల దిందీవరపత్రలోచన! ఘనశ్యామాంగ నారాయణా!

7 **యా వప్రే గిరిజేశమస్తకతలే రత్నావతంసక్రియాం,**
**మౌనిక్రోధనదగ్ధసాగరతతే ర్యా ముక్తిమార్గో ఽభవత్,**
**యా ఽఽసీ త్సాయకశాయిన శ్చ జననీ, ఖ్యాతా నభోవాహినీ,**
**తస్యా జన్మపదం పదం తవ హృది ధ్యాయామి నారాయణ !**

మ. ఘనమార న్నచలేంద్రజాధిపతికి న్మస్తాగ్రమాణిక్య మై
మునికోపానలదగ్ధ రాజతతికి న్ముక్తిస్ఫురన్మార్గమై
యెనయన్ సాయకశాయికిం జననియై యేపారు మిన్నేటికిం
జనిమూలం బగు నంఘ్రి నాదుమదిలోఁ జర్చింతు నారాయణా!

తెలుగు మూలము :: బమ్మెర పోతన ( అని జనశ్రుతి)

8 **సూను స్తే సచరాచరం జగదిదం నిర్మాయ విభ్రాజతే,**
**పత్నీ తే సకలాం చ జీవవితతిం శ్రీదాయినీ రక్షతి,**
**త్వత్పాదోద్భవవారి సర్వజగతీలోకాఘహారి , ప్రభో!**
**మాహాత్మ్యం తవ తాదృశం, న వదితుం శక్నోమి, నారాయణ !**

శా. నీపుత్త్రుండు చరాచర ప్రతతుల న్నిర్మించి పెంపారఁగా
నీపుణ్యాంగన సర్వజీవతతుల న్నిత్యంబు రక్షింపఁగా
నీపాదోదక మీజగత్త్రయముల న్నిష్పాపులం జేయఁగా
నీ పెంపేమని చెప్పవచ్చు సుగుణా! నిత్యాత్మ నారాయణా!

9 **బ్రహ్మాండేషు విభాసి సత్త్వగుణవాన్, తేషాం బహి శ్చాదిమం**
**బ్రహ్మ త్వం , పతత్త్వబోధవచసాం సారో ఽసి సర్వాధిప!**
**భావ్యో నాసి సురేంద్రధాతృఫణిరాడ్వాక్యప్రసారై రపి,**
**త్వాం స్తోతుం మమ జిహ్మావాక్యవిసరైః శక్యం ను, నారాయణ !**

శా. బ్రహ్మాండావలిలోన సత్వగుణివై బాహ్యంబునం దాదిమ
బ్రహ్మాఖ్యం బరతత్వబోధములకున్ భవ్యాధినాథుండవై
బ్రహ్మేంద్రామర వాయుభుక్పతులకున్ భావింప రాకున్న, నా
జిహ్మావ్యాప్తుల నెన్న నాదువశమే చిద్రూప నారాయణా!

10 **భూః సింహాసన, మస్తి కేశవ! నభ శ్ఛత్రం, సురాః కింకరాః,**
**వేదా వందిగణా, స్త్వదుద్భవమిదం బ్రహ్మాణ్డమేవాలయః ,**
**శ్రీః పత్నీ, విధి రాత్మజః, సురసరిద్-,గంగా తనూజా తవ,**
**స్పష్టం తే జగదీశ్వరత్వ మభితో బాభాతి నారాయణ!**

మ. ధర సింహాసనమై నభంబు గొడుగై తద్దేవతల్ భృత్యులై
పరమామ్నాయము లెల్ల వందిగణమై బ్రహ్మాండ మాగారమై
సిరి భార్యామణియై విరించి కొడుకై శ్రీగంగ సత్పుత్రియై
వరుస న్నీ ఘనరాజసంబు నిజమై వర్ధిల్లు నారాయణా!

11 **ధృత్వా మీనతనుం, విగాహ్య జలధిం, హత్వా ఽసురం సోమకం,**
**వేదాస్ తేన హృతాస్ పున ర్విధికరే నిక్షిప్య భక్తప్రియ!**
**త్వం విశ్వాహితఘాతకో విజయసే, కారుణ్యపాథోనిధే !**
**పక్షీశాంక ! హరే ! ద్విషద్గజహరే! మాం పాహి , నారాయణ!**

మ. మగమీనాకృతి వార్ధిఁజొచ్చి యసుర న్మర్ధించి యవ్వేదముల్
మగుడం దెచ్చి విరించి కిచ్చి యతని న్మన్నించి యేపారఁగాఁ
బగ సాధించినదివ్యమూర్తివని నే భావింతు నెల్లప్పుడున్
ఖగరాజధ్వజ! భక్తవత్సల! జగత్కారుణ్య నారాయణా!

12 **దైత్యాదిత్యవరైః సుధాబ్ధిమథనే మంథీకృతం మందరం**
మజ్జంతం, దయయా గిరిం త్వ మధృథాః పృష్ఠేన కూర్మాకృతిః ,
విశ్వక్షోభకరం కులాద్రిచలనం దిగ్దంతిభీత్యావహం
సోఢం తన్మథనం త్వయా బహుచిరం, మాం పాహి నారాయణ !

మ. అమరుల్ రాక్షసనాయకుల్ కడకతో నత్యంతసామర్థ్యులై
భ్రమరీదండము మందరాచలముగా బాథోనిధిం ద్రచ్చగా
దమకించెన్ భువనత్రయంబును గిరుల్ దంతావళుల్ మ్రొగ్గినం
గమఠంబై ధరియించి మించిన జగత్కల్యాణ నారాయణా!

13 **సంలీనే హృతయేలయా సహ హిరణ్యాక్షాఖ్యదైత్యే ఽ ౦ం బుధౌ ,**
**భూత్రాణార్థ ముపాదధా స్త్రిజగతీదుష్ప్రేక్ష్యఘోణాకృతిం,**
**గత్వాంతఃసలిలం సలీలమవధీ స్తం లోకపీడాకరం,**
**దంష్ట్రాగ్రేణ వసుంధరాం సముద్ధృథాః, మాం పాహి నారాయణ !**

శా. భీమాకారవరాహమై భువనముల్ భీతిల్లి కంపింప ను
ద్ధామోర్విం గొనిపోయి నీరనిధిలో డాఁగున్న గర్వాంధునిన్
హేమాక్షాసురు వీఁకఁదాకిఁ జయలక్ష్మిన్ గారవింపగ నీ
భూమిం దక్షిణదంష్ట్ర నెత్తిన నినుం బూజింతు నారాయణా!

14 **భిన్న స్తంభసముద్గతో నరహరి ర్దంభోళిజిద్గర్జనైః,**
**భిత్త్వా తీక్ష్ణనఖై ర్హిరణ్యకశిపో ర్వక్షః, సురైః సంస్తుతః,**
**ప్రహ్లాదం పరిపాల్య తస్య తనయం, హృత్వా జగత్పీడనం,**
**జంభారిప్రియకార్యమాచరితవాన్, మాం పాహి నారాయణ!**

శా. స్తంభంబందు నృసింహమై వెడలి యచ్చండాట్టహాసధ్వనుల్
దంభోళిం గడువంగ హేమకశి పోద్దండాసురాధీశ్వరున్
శుంభద్గర్భము వ్రచ్చి వానిసుతునిన్ శోభిల్ల మన్నించి య
జ్జంభారాతిని బ్రీతిఁదేల్చిన నినుం జర్చింతు నారాయణా!

15 **గత్వా వామనరూపభృ ద్బలిసదో, లబ్ధ్వా త్రిపాదక్షితిం,**
**మిత్వా భూనభసీ ద్వివిక్రమ చరః, శిష్టక్రమాపూర్తయే**
**కృత్వా స్వం చరణం బలేః శిరసి, తం సర్వానుగై ర్న్యస్తవాన్**
**పాతాళే, ధృతవిశ్వదైవతవపు, ర్మాం పాహి నారాయణ !**

మ. మహియు న్నాకసముం బదద్వయపరీమాణంబుగాఁ బెట్టి యా
గ్రహ మొప్పం బలిమస్తకం బొక పదగ్రస్తంబుగా నెమ్మితో
విహరించింద్ర విరించి శంకరమహావిఖ్యాతదివ్యాకృతిన్
సహజంబై విలసిల్లు వామన లసచ్చారిత్ర నారాయణా!

16 **తాతద్రోహినరాధిపాన్వయవధై రేకాధికై ర్వింశతేః**
**కృత్వా పైతృకతర్పణాయ నృపతివ్రాతస్య రక్తై ర్హ్రదాన్**
**యాతోఽభూః కృతకృత్యతాం, పరశురామాఖ్య స్త్రిలోకీస్తుతో,**
**దుష్టక్షత్రియవారమారణచణో; మాం పాహి నారాయణ !**

మ. ధరణిన్ రక్తమహాహ్రదంబు లెలమిం ద్రైలోక్యనిర్దిష్టమై
పరగం బైతృక తర్పణంబుకొఱకై ప్రఖ్యాతిగాఁ దీవ్రతన్
నిరువయ్యొక్కటిమారు క్షత్రవరుల న్నేపార నిర్జించి త
త్పరశుభ్రాజితరామనామము కడున్ ధన్యంబు నారాయణా!

17 **యాత్వా గాధిసుతస్య యజ్ఞ మవితుం, హత్వా వనే తాటకీం**
**భిత్త్వా భర్గధనుః, సతీం జనకజాం లబ్ధ్వా, పితుః శాసనాత్,**
**గత్వా కానన మంగనానుజయుతో, హత్వా దశాస్యం , భువః**
**కృత్వా దాశరథే! ముదం, విజయసే, మాం పాహి నారాయణ!**

మ. వరుసం దాటకిఁ జంపి కౌశికు మఖస్వాస్థ్యంబు గావించి శం
కరుచాపం బొగిఁ ద్రుంచి జానకిఁ దగం గల్యాణమై తండ్రి పం
పరుదారన్ వనభూమికేఁగి జగదాహ్లాదంబుగా రావణున్
ధరణింగూల్చిన రామనామము కడున్ ధన్యంబు నారాయణా!

18 **కృష్ణస్యాగ్రజతాం గతో యదుకులే, దుర్వారశౌర్యాధికో,**
**హత్వా ముష్టికమల్ల మార్యవినుతో బాల్యే ప్రలంబాసురం,**
**రామాఖ్య స్త్వ మమిత్ర కాననదవో, హాలాప్రియో రేవతీ-**
**దేవీవక్త్రసరోజషట్పదనిభో; మాం పాహి నారాయణ!**

మ. యదువంశంబునఁ గృష్ణు కగ్రజుఁడవై యాభీల శౌర్యోన్నతిన్
మదవద్ధేనుక ముష్టికాద్యసురులన్ మర్ధించి లీలారసా
స్పదకేళీరతి రేవతీవదనకంజాతాంతభృంగంబనన్
**వి**దితంబౌ బలరామమూర్తివని నిన్ వీక్షింతు నారాయణా!

19 **దైత్యేషు త్రిపురేశ్వరేషు జగతీక్షోభంకరే, ష్వేత్య, తత్-**
**స్త్రీణాం బుద్ధివిమోహనాయ కపటీ బుద్ధో భవన్ బోధయన్**
**తాసు శ్రౌతవిరుద్ధమార్గచరణై ర్భ్రష్టాసు, తాసాం పతీన్**
**త్వం తాన్ మారితవాన్, నయ స్తవ మహాన్ ; మాం పాహి నారాయణ!**

మ. పురము ల్మూడుఁను మూఁడులోకములు నేఫ్రొద్దు న్విదారింపఁ, ద
త్పురనారీ మహిమోన్నతుల్ సెడుటకై బుద్ధుండవై బుద్ధితో
వరబోధద్రుమ సేవఁజేయుటకునై వారిం బ్రబోధించి య
ప్పురముల్ గెల్చిన మీయుపాయము జగత్పూజ్యంబు నారాయణా!

20 **దుర్బుద్ధీన్, కలిదోషతః, శ్రుతివిధిభ్రష్టాన్ కదధ్వస్థితాన్,**
**పాపాన్ విస్మృతవర్ణధర్మచరణాన్, తుచ్ఛా న్మదేనోద్ధతాన్ ,**
**హంతుం, స్థాపయితుం చ ధర్మమఖిలం కర్తుం చ రక్షాం సతాం,**
**కల్క్యాఖ్యః ప్రభవిష్యసి త్వ మవనౌ; మాం పాహి నారాయణ !**

మ. కలిధర్మంబునఁ బాపసంకలితులై గర్వాంధులై తుచ్ఛులై
కులశీలంబులు మాని హేయగతులం గ్రొవ్వారు దుష్టాత్ములం
బలిగాఁజేయఁదలంచి ధర్మమెలమిం బాలించి నిల్పంగ మీ
వలనం గల్క్యవతార మొందఁగల నిన్ వర్ణింతు నారాయణా

21 **ఆకీటాజచరాచరాశ్రయజగద్వ్రాత శ్చ, తస్యాశ్రయః**
**సంఖ్యాతీతవిశాలవిశ్వనిలయబ్రహ్మాణ్డభాణ్డవ్రజః,**
**త్వద్గర్భే క్రమవర్తసై రుదయతే సంవర్ధతే నశ్యతి,**
**జ్ఞేయం తత్ఫలు నారికేళజలవ, ల్లోకేశ! నారాయణ !**

మ. ఇరవొందన్ సచరాచరప్రతతుల న్నెన్నంగ శక్యంబుకా
కరయన్ పద్మభవాండ భాండచయమున్నారంగ మీకుక్షిలో
నరుదార న్నుదయించుఁ బెంచు నడఁగు న్నన్నారికేళోద్భవాం
తరవాఃపూరము చందమొంది యెపుడున్ దైత్యారి నారాయణా!

22 **ఫుల్లేందీవరనీలమేఘరుచిరమ్యాకార ! వక్షఃస్ఫుర-**
**ల్లక్ష్మీకౌస్తుభకాంతిశోభిత! సురశ్లాఘూర్హనానాక్రియ!**
**నాభీపద్మసముద్గతాజవదనప్రోద్భూతనానాశ్రుతే!**
**శ్రీమత్పాదతలోత్థపూతదివిషద్గంగాఽవ! నారాయణ!**

మ. దళదిందీవర నీలనీరదసముద్యద్భాసితాకార శ్రీ
లలనాకౌస్తుభచారువక్ష విబుధశ్లాఘోద్భవ స్థానకో
మలనాభీచరణారవింద జనితామ్నాయాద్య గంగా! లస
జ్జలజాతాయతనేత్ర! నిన్నుమదిలోఁ జర్చింతు నారాయణా!

23 **యజ్వా(ఆత్మా)ర్కేందుమహీజలానలమరుద్వ్యోమాంగయుక్తాకృతే!**
**విశ్వాధార ! ప్రపన్నవత్సల! కృపాజన్మస్థలాపాంగక!**
**యోగిస్తుత్య! మహాఘనాశన! మరున్నాథాదిసంసేవిత!**
**త్వం నిత్యం వస మే హృది , త్రిగుణభావాతీత ! నారాయణ !**

మ. జగదాధారక! భక్తవత్సల! కృపాజన్మాలయా పాంగ! భూ
గగనార్కేందుజలాత్మపావక మరుత్కాయా! ప్రదీపప్రయో
గిగణస్తుత్య! మహాఘనాశన! లసద్గీర్వాణసంసేవితా!
త్రిగుణాతీత! ముకుంద! నాదుమదిలో దీపింపు నారాయణా!

24 **ప్రారంభే సృజసి త్వమేవ సకలాన్ లోకాన్ విధిః సన్, తతో**
**విష్ణుః సన్ భరసి త్వమేవ, హరసి త్వం తాన్ హరః సన్ తతః,**
**ఆత్మా త్వం పరమ స్తత స్త్రిగుణసంయుక్తో ఽసి, కో వేత్తి వా**
**మాహాత్మ్యం తవ ? ధాతృపూజితపద! త్వం పాహి నారాయణ !**

శా. భూతవ్రాతము నంబుజాసనుఁడవై పుట్టింతు విష్ణుండవై
ప్రీతిం బ్రోతు హరుండవై చెఱుతు నిర్భేద్యుండవై త్రైగుణో
పేతంబై పరమాత్మవై నిలుతు నీపెంపెవ్వరుం గాన ర
బ్జాతోద్భూతసుజాతపూజితపదాబ్జశ్రేష్ఠ నారాయణా!

25 **సృష్ట్వా ఽజం నిజనాభిజాతకమలాత్, తస్యైవ ఫాలస్థలాత్,**
**సృష్ట్వా రుద్ర, మథాస్య మౌళి మసృజో గంగాం త్వదంఘ్రిస్థలాత్,**
**తాదృక్కార్యకృతా త్వయా నహి సమో జ్ఞేయో ఽస్తి, సర్వాత్మనా**
**తుల్య స్త్వం స్వయ మాత్మనైవ, న పరై, ర్లక్ష్మీశ! నారాయణ!**

మ. వరనాభీధవళాంబుజోదరమునన్ వాణీశుఁ గల్పించి య
ప్పురుషశ్రేష్ఠుని ఫాలమందు శివునిం బుట్టించి యామేటికిం
బరమోత్తంసముగా వియత్తలనదిం బాదంబులం గన్న మీ
సరి యెవ్వారలు మీరుదక్కఁగ రమాసాధ్వీశ నారాయణా!

26 **త్వన్నాభీపుటజాతనీరజభవబ్రహ్మాళికస్వేదతః**
**సంభూతః, స్వయమిచ్ఛయా భవ ఇతి ప్రాప్తో హ్యభిఖ్యాం భవః**
*** త్వం చే న్నైవ భవో హరే ! త్వమభవాఽభిఖ్యో ఽసి, సర్వేశితు-**
**ర్మాహాత్మ్యం తవ, కోను నామ వదితుం శక్తో ఽస్తి, నారాయణ !**

**( అస్మిన్ పద్యే అభవాఖ్య ఇతి పదం సాభిప్రాయం మన్యే. అత ఏవ, ' త్వం చే న్నైవ భవః' ఇతి స్పష్టముక్త్వా, ఉపరి, అభవాభిఖ్య ఇత్యత్ర,1)'అ-భవాభిఖ్యః=భవనామా న సస్' ఇతి చ, 2) 'అ-భవ-అభిఖ్యః = భవాశ్చ, నామాని చ న విద్యంతే యస్య సః' ఇతి చ ద్వే అర్థే సమయోజయమ్.)**

మ. ప్రభ మీనాభి జనించినట్టి విలసత్పద్మోరుసద్మంబునం
బ్రభవంబైన విరించిఫాలజనితప్రస్వేదసంభూతుఁడై
యభిధానంబును గోరి కాంచెను భవుండార్యేశులూహింపఁగా
నభవాఖ్యుండవు నిన్నెఱుంగవశమే యాబ్జాక్ష నారాయణా!

27 **ధృత్వా ఽజాండగణం సలీల మఖిలం త్వం గర్భగోళాంతరే,**
**కల్పాంతే వటపత్రశాయిశిశుతాం ప్రాప్యాప్సు యాసి స్థితిం,**
**సర్వం క్రీడనమేవ తత్తవ, హరబ్రహ్మాదిహవ్యాశినాం,**
**చర్యాయా స్తవ వర్ణనే క ఇవ వా శక్నోతి నారాయణ !**

మ. పటుగర్భాంతరగోళభాగమున నీబ్రహ్మాండభాండంబు ప్రా
కటదివ్యాద్భుతలీలఁ దాల్చి మహిమం గల్పాంత మంబోధిపై
వటపత్రాగ్రముఁ జెంది యొప్పిన మిము న్వర్ణింపఁగా శక్యమే
నిటలాక్షాంబురుహాసనాదికులకు న్నిర్వాణ నారాయణా!

28 * **చేతోజాతహృతో, ద్ధవేన విధినా చంద్రేణ సూర్యేణ చ**
**స్వర్వాసిప్రముఖై ర్ధ్రువేణ మునిభి ర్భక్త్యా సమారాధ్యసే,**
**త్వం నానావిధభర్మబిందువిలసచ్చక్రాంకలింగాకృతి-,**
**స్తేషాం సర్వవిధార్చనాని నిరతం గృహ్ణాసి నారాయణ !**

మ. సవిశేషోరుసువర్ణ బిందువిలసచ్చక్రాంకలింగా కృతిన్
భవుచే నుద్ధవుచేఁ బయోజభవుచేఁ బద్మారిచే భానుచే
ధ్రువుచే నా దివిజాధినాయకులచే దీవ్యన్మునీంద్రాళిచే
నవదివ్యార్చన లందుచుందువు రమానారీశ! నారాయణా!

29 **సర్వస్మిన్నపి వస్తుని త్వమసి భో తస్యాంతరాత్మా వసస్,**
**సర్వం వస్తు చరాచరం వసతి యద్య న్నామ తత్త్వయి**
**ఏవం జ్ఞాతనిరుక్తయస్తు విబుధా స్త్వాం వాసుదేవాఖ్యయా**
**సాశ్చర్యా ఇవ కీర్తయంతి, మహిమా తే పాతు నారాయణ !**

మ. సర్వంబున్ వసియించు నీతనువునన్ సర్వంబునం దుండఁగా
సర్వాత్మా! వసియించు దీవని మదిన్ సార్థంబుగాఁ జూచి యా
గీర్వాణాదులు వాసుదేవుఁ డనుచున్ గీర్తింతు రేప్రొద్దు నా
శీర్వాదంబు భవన్మహామహిమ లక్ష్మీనాథ నారాయణా!

30 **ఆకాశాదికపంచభూతమయకంజాతోద్భవాండవ్రజే**
**బ్రహ్మ త్వం సగుణం విభాసి, జగతః సంసారయత్ సర్వగం,**
**త్వం తచ్చిన్మయమేవ భాసి, విపులం స్థూలం చ సూక్ష్మం చ యత్,**
**నిత్యాత్మన్! సుగుణావతంస! నిగమవ్యాఖ్యాత ! నారాయణ!**

మ. గగనాద్యంచిత పంచభూతమయమై కంజాతజాండావలిన్
సగుణబ్రహ్మమయాఖ్యతం దనరుచున్ సంసారివై చిత్కళా
సుగుణంబై విలసిల్లు దీవు విపుల స్థూలంబు సూక్ష్మంబు నై
నిగమోత్తంస! గుణావతంస! సుమహానిత్యాత్మ నారాయణా!

31 **చిత్తే యస్య నిరంతరం ప్రచలతి త్వన్నామసంకీర్తనం,**
**చిత్తే తస్య న పాపకర్మసు రుచిః స్వప్నే ఽపి సంజాయతే,**
**యస్మిన్ దారుణి పావకః ప్రసరతి జ్వాలావళీభీషణ-**
**స్తస్మిన్నేవ కృమివ్రజా అపి కథం తిష్ఠంతి నారాయణ !**

మ. ఎలరారన్ భవదీయనామకథనం బే మర్త్యు చిత్తంబులోఁ
బొలుపారం దగిలుండునేని యఘముల్ వొందంగ నెట్లో పెడున్
కలయం బావకుచేతఁ బట్టువడు నక్కాష్టంబుపైఁ గీటముల్
నిలువ న్నేర్చునె భక్తపోషణ! కృపానిత్యాత్మ నారాయణా!

32 **సర్వాశాంతరపూరణాభిపతనై రాక్రమ్య కాలాంబుదాః**
**వేగాభీలమరుత్ప్రసారవిహతా భిన్నా విశీర్ణా యథా**
**వజ్రావోఽనలవైరితస్కరరుజాశస్త్రాస్త్రజంతూరగాః**
**సర్వేచా ప్యపయాంతి తే, తవ మనోః పాఠేన, నారాయణ !**

మ. కలయం దిక్కులు నిండి చండతరమై కప్పారు మేఘౌఘముల్
వెలయన్ ఘోరసమీరణస్ఫురణచే వేపాయుచుందంబునన్
జలదంభోళిమృగాగ్ని తస్కర రుజా శత్రూ(స్త్రో?)రగవ్రాతముల్
దొలఁగున్నీ మదగు దివ్యమంత్రపఠనన్ దోషఘ్న నారాయణా!

33 **నానాజన్మసమార్జితాఘనిచయప్రధ్వంసి కైవల్యదం,**
**మంత్రాణామపి మంత్రవన్మహిమభృత్, త్వన్నామ యన్నామ తత్,**
**వక్త్రే భక్తిభరేణ యస్య న సదా నానద్యతే దుర్మతేః,**
**వక్త్రం తత్, తరుకోటరేణ తులితం, కిం తేన, నారాయణ !**

మ. కలుషాగాధవినాశకారి యగుచుం గైవల్య సంధాయియై
నలి నొప్పారెడు మంత్రరాజమగు నీనామంబు ప్రేమంబుతో
నలర న్నెవ్వనివాక్కునం బొరయదే నన్నీచు ఘోరాత్మయున్(స్యమున్?)
వెలయన్ భూరుహకోటరం బదియ సూ వేదాత్మ నారాయణా!

34 **రక్షోయక్షసురాహిసిద్ధముని హృద్గేహాంతరుద్యన్మహా-**
**జ్ఞానజ్యోతి, రనుత్తరం పదమపి, ఖ్యాతం చ తత్త్వం పరం,**
**సంపత్సర్వ, మనంతవేదవచసాం సారశ్చ, భవ్యం మహత్,**
**నిస్సామ్యం జగతాం పతే! విలసతి త్వన్నామ నారాయణ!**

మ. పరమంబై పరతత్త్వమై సకలసంపత్సారమై భవ్యమై
సురసిద్ధోరగ యక్షపక్షిముని రక్షోహృద్గుహాభ్యంతర
స్థిరసుజ్ఞానసుదీపమై శ్రుతికళాసిద్ధాంతమై సిద్ధమై
సరిలే కెప్పుడు నీదునామ మమరున్ సత్యంబు నారాయణా!

35 **ఘోరాఘౌఘమహాతమోభరరవిః , శైలాధిరాజాత్మజా-**
**జిహ్వాస్వాద్య సుధారసః, శ్రుతివచోరత్నాళిసూత్రాయితా,**
**విద్యావేదిసమస్తవిజ్ఞజనహృన్మోదంకరీ, భూసురై-**
**స్త్వన్నామావళి రిష్యతే విధిరివ, బ్రహ్మణ్య! నారాయణ!**

మ. అధికాఘౌఘతమో దివాకరమునై యద్రీంద్రజాజిహ్వకున్
సుధయై వేదవినూత్న రత్నములకున్ సూత్రాభిధానంబునై
బుధసందోహ మనోహరాంకురమునై భూదేవతాకోటికిన్
విధులై మీబహునామరాజి వెలయున్ వేదాత్మ నారాయణా!

36 **వేదానాం జనిభూ, ర్ముముక్షుజనతాగమ్యశ్చ పంథాః,**
**మోదస్యాస్పద, మిష్టభోగజనకస్థానం, భవధ్వంసనం,**
**అంతఃశత్రుగణావసానగణనం, త్వత్పాదకంజద్వయం ;**
**తస్యోపాస్తి ముపాదదే బహువిధక్షేమాయ నారాయణ !**

మ. పొనర న్ముక్తికిఁ ద్రోవ వేదములకుం బుట్టిల్లు మోదంబునం
దునికిస్థానము యిష్టభోగములకు న్నుత్పత్తి యేప్రొద్దునున్
ఘనపాపంబుల వైరి షడ్రిపులకున్ గాలావసానంబు మీ
వినుతాంఘ్రి ద్వయపద్మసేవనగదా విశ్వేశ నారాయణా!

37 **జన్మవ్యాధిమహౌషధం, బహుముఖీనాగస్తమోఽర్కోదయః,,**
**కర్మాభీలవిషామృతం, * తనుమనోబాధార్ణవౌర్వానలః,**
**కైవల్యాఖ్యమహానిధిస్థలవిలోకాపాదిమంత్రాంజనం,**
**త్వన్నామాభిధమంత్రవర్య మనిశం జప్యం హి నారాయణ !**

మ. భవరోగంబులమందు పాతకతమోబాలార్క బింబంబు క
ర్మ విషజ్వాలసుధాంశుగామృతతుషార వ్రాతపాథోధిమూ
ర్తివి కైవల్యపదావలోకనకళాదివ్యాంజనశ్రేష్ఠమై
భువిలో మీదగుమంత్రరాజ మమరున్ భూతాత్మ నారాయణా!

38 **నానాకర్మపిపీలికాకృతతనూవల్మీకవాస్తవ్యపా-**
**పాళివ్యాళసమూహనిర్గమనమార్గాదేశ నోచ్చాటనమ్,**
**సర్వోచ్చం మహిమాన్వితం తవ మను ర్మంత్రేషు రారాజతే,**
**శ్రిత్వా తం, పరమం సుఖం సుఖతరం ప్రాప్నోమి, నారాయణ !**

మ. వరుసన్ గర్మపిపీలికాకృత తనూవల్మీకనాళంబులోఁ
బరుషాకారముతో వసించిన మహా పాపోరగశ్రేణికిం
బరమోచ్చాటనమై రహస్యమహిమం బాటింపుచు న్నుండుమీ
తిరుమంత్రంబగు మంత్రరాజ మమరుం దివ్యాత్మ నారాయణా!

39 **ప్రహ్లాదార్జునపార్వతీహరగుహవ్యాసాంబరీషధ్రువాః,**
**ఘంటాకర్ణవిభీషణద్రుపదజాభీష్మాంజనేయాః ,గజః,**
**అక్రూరః శబరీ బలిశ్చ విదురో వీణామునిః పావనిః,**
**సర్వే పూర్ణఫలా అమీ తవ మనుం ధ్యాత్వైవ నారాయణ !**

మ. హరుని న్నద్రిజ నాంజనేయుని గుహు న్వ్యయ్యంబరీషున్ ధ్రువుం
గరిఁ బ్రహ్లాదు విభీషణాఖ్యుని బలిన్ ఘంటాశ్రవు న్నారదున్
గరమొప్ప న్విదురున్ బరాశరసుతున్ గాంగేయునిన్ ద్రౌపదిన్
నరు నక్రూరునిఁ బాయకుండును భవన్నామంబు నారాయణా!

40 **వక్ష స్తే నిలయః శ్రియో, జననభూ స్త్వన్నాభికంజం విధేః,**
**నేత్రే ద్వే తవ సాధురక్షణదయాజ్యోత్స్నా ప్రసారోజ్జ్వలే**
**మాలోలం  చ మరుత్సరిజ్జనిపదం మోక్షాస్పదం తే పదం,**
**త్వాం తాదృక్ష మహం  కదా మనసి మే ప్రేక్షే ను నారాయణ 1**

శా. శ్రీకిన్మందిరమైన వక్షము సురజ్యేష్ఠోద్భవస్థాననా
భీకంజాతము చంద్రికాంతరసుధాభివ్యక్తనేత్రంబులున్
లోకస్తుత్యమరున్నదీజనకమాలోలాంఘ్రియున్ గల్గు నా
లోకారాధ్యుడవైన నిన్నెప్పుడు నాలోఁజూతు నారాయణా!

41 **ధృత్వా త్వాం శిశు ముజ్జ్వలాస్య మసకృ, న్మంజీరమంజుస్వనం,**
**'బంధు ర్మే' , 'మమ బంధు రేష' ఇతి యా గోపాంగనా రేమిరే,**
**తాః వాత్సల్యరసాప్లుతాః కలయతః ప్రేమ్ణా సమావృణ్వతీః,**
**స్నిగ్ధస్మేరముఖం తవైవ మనసి ధ్యాయామి నారాయణ !**

శా. విందుల్ విందులటంచు గోపరమణుల్ వ్రేపల్లెలోఁ బిన్ననాఁ
డందెల్ మ్రోయఁగ ముద్దుమో మలర ని న్నాలింగితున్ సేయుచో
డెందమ్ముల్ దనివార రాగరసవీటీలీలలన్ దేల్చుమీ
మందస్మేరముఖేందురోచులు మము న్మన్నించు నారాయణా!

42 **' మాతు స్తే సవిధం వ్రజా ద్య, బహవః ప్రాప్తా గృహం బాంధవాః,**
**కిం యాతో న?' 'వయం గవాం గణ మమీ  యాత్రాం ప్రయామైహి నః'**
**ఇత్థం త్వాం బహులాలనోక్తివదనై రుత్థాప్య గోపాంగనాః,**
**ప్రాప్తా స్త్వన్ముఖవీక్షణోద్భవసుఖం  కిం కిం న నారాయణ !**

తెలుగు మూలము :: బమ్మెర పోతన ( అని జనశ్రుతి)

శా. విందుల్వచ్చిరి మీయశోదకడకు న్వేగంబెపొమ్మయ్యయో
నందానందన! చందనాంకురమ! కృష్ణా! యింకఁ బోవేమి మా
మందం జాతరసేయఁ బోదమిద రమ్మా యంచు మిమ్మెత్తుకో
చందంబబ్బిన నుబ్బకుండుదురే ఘోషస్త్రీలు నారాయణా!

43 **' దేవార్థం దధిజం త్విదం , న పిఠరీ ర్వత్స స్పృశైతా' ఇతి**
**శ్రుత్వా మాతృవచః, సహాసవదనో విశ్వాకృతిం దర్శయన్,**
**భీత్యాశ్చర్యభరాన్నిమీలితదృశో మాతుః స్తువత్యాః, క్షణాత్,**
**అగ్రే పూర్వవదేవ బాలకవపుః ప్రాప్తో ఽసి నారాయణ!**

శా. అన్నా కృష్ణమ నేఁడు వేల్పులకు మీఁదన్నార మీచట్లలో
వెన్నల్ ముట్టకు మన్ననాక్షణము నన్విశ్వాకృతిస్ఫూర్తిపై
యున్నన్ దిక్కులుచూచుచున్ బెగడి నిన్నోలిన్నుతుల్ సేయుచున్
గన్నుల్ మూయ యశోదకున్ జిఱుతపై కన్పింతు(చు) నారాయణా!

44 **ఆలోలేష్వళికాలకేషు, కబరీబంధే చలే బంధురే,**
**తిర్యక్కుంచితవక్త్రసుందరతయా వేణౌ కరాభ్యాం ధృతే,**
**సృష్ట్వా గానమయామృతం వ్రజకులే గోగోపగోపీహృదః**
**కర్షంతం హృది భావయామి సతతం త్వామేవ నారాయణ !**

శా. ఉల్లోలంబులుగాఁ గురుల్ నుదుటిపైనువ్పొంగ మోమెత్తి ధ
మ్మిల్లం బల్లలనాడ రాగరససమ్మిశ్రంబుగా నీవు ప్రే
పల్లెం దా(బా?)డుచు గోపగోనివహగోపస్త్రీలయుల్లంబు మీ
పిల్లంగ్రోవిని జుట్టిరాఁ దిగుచు నీ పెంపొప్పు నారాయణా!

45 **గాః సంచార్య వనే, దినాంతసమయే గోభిః సహాయాయినః**
**ప్రత్యాయాయిమనోజ్ఞగోపతరుణీ రుత్కణ్ఠితాః పశ్యతః,**
**తత్ప్రత్యంగవిలిప్తకుంకుమనిశాకస్తూరికాసౌరభం**
**సాధ్వాస్వాదయతః స్మరామి గమనం తే సాధు నారాయణ !**
మ. కసవొప్పన్ పసి మేసి ప్రొద్దుగలుగం గాంతారముం బాసి య
ప్పసియు న్నీవును వచ్చుచో నెదురుగాఁ బైకొన్న గోపాంగనా
రసవద్వృత్తపయోధరద్వయహరిద్రాలేపనామోదముల్
పసిఁ గొంచున్ బసిఁ గొంచు వచ్చుటలు నే భావింతు నారాయణా!
46 **ఉత్కంపస్తనమండలేషు, చలితే ష్వల్పేషు మధ్యేషు చ,**
**త్వాం వృత్వా వ్రజసుందరీషు పరితో యాంతీషు నాట్యై రివ,**
**మందం మందముపేయుష స్తవ గృహం , లీలావిలాసం దృశోః,**
**పశ్యద్దృక్పుటపీయమాన మవశో ధ్యాయామి నారాయణ !**
శా. చన్నుల్ మీఁదికి చౌకళింప నడుముం జవ్వాడ కందర్పసం
పన్నాఖ్యం(ట్యం?)బు నటించుమాడ్కి కబరీభారంబు లూటాడఁగా
విన్నాణంబు నటింప గోపజన గోబృందంబుతో వచ్చు మీ
వన్నెల్ కన్నుల ముంచి క్రోలుటలు నే వర్ణింతు నారాయణా!
47 **గోపీ కాపి భవత్స్మృతిప్రస్సృతధీ ర్మథ్నాతి రిక్తే ఘటే ,**
**దోగ్ధుం ధేనుధియా పగమ్య వృషభం స్తంభే నిబధ్నన్ భవాన్**
**అన్యోన్యస్మరణావశాకులహృదో రమ్యాం కథాం వాం ద్వయోః**
**ప్రేష్ఠూ వచ్మి, తథా భవత్పరధియం మే దేహి, నారాయణ !**

మ. పెరుగుల్ ద్రచ్చుచు నొక్కగోపిక మిముం బ్రేమంబునం జూచి రా
గరసావేశత రిత్తఁ ద్రచ్చనిడ నాకవ్వంబు నీవు న్మనో
హరలీలం గనుంగొంచు ధేనువని యయ్యాఁబోతునుం బట్టితీ
వరవృత్తాంతము లేను పుణ్యకథగా వర్ణింతు నారాయణా!

48 **దండం వామకరే చ, భక్తపిఠరీశిక్యం కరే దక్షిణే,**
**ధృత్వా బర్హవతంసకం చ, విపినం గత్వా కృతం వల్లవైః,**
**కర్ణాలంబికదంబభృంగనినదై రుచ్చై ర్గవాం చోదనైః,**
**హృద్యం గోగణచారణం తవ, హృది ధ్యాయామి నారాయణ !**

శా. కేలన్ గోలయు గూటిచిక్కము నొగిం గీలించి నెత్తంబునం
బీలీపింఛముఁ జుట్టి నెన్నడుమునం బింఛావళిన్ గట్టి క
ర్ణాలంకారకదంబగుచ్ఛమధుమత్తాలీస్వనంబొప్పనీ
వాలన్ గాచినభావమిట్టిదని నే వర్ణింతు నారాయణా!

49 *** కాళిందీనికటే వనే చరతి గోబృందే యథేచ్ఛం, సరిత్-**
**తీరోత్తాలతమాలభూరివిటపాసీనో వయస్యైః సహ,**
**పాణిద్వంద్వవిరాజివేణువివరేష్వాపూరయన్మారుతం,**
**త్వం యాం గానసుధాం వ్యధా మనసి తాం ధ్యాయామి నారాయణ !**

శా. కాళిందీతటభూమి నాలకదుపుల్ కాలూఁది మేయన్ సము
త్తాలాలోలతమాలపాదపశిఖాంతఃస్థుండవై వేణురం
ధ్రాలిన్ రాగరసంబునిండ విలసద్రాగంబు సంధించి గో
పాలవ్రాతము గండు కోయిలలుగా వర్ణింతు నారాయణా!

50 **వేణుం వాదయత స్తవ, స్ఫుటకలే నాదే శ్రవస్తోషిణి**
**వ్యాప్తే, శ్లాఘిని సాధు సాధ్వితి వదత్యుచ్చై ర్వయస్యవ్రజే,**
**ఉద్ఘోణా ధుతపుచ్ఛకా ఉదపతస్ గావః కృతాంభారవాః**
**ఉల్లాసేన పదాత్పదం కథమితి ధ్యాయామి నారాయణ !**

శా. రాణించెన్ గడునంచు నీసహచరుల్ రాగిల్లి నోలంగ మీ
వేణుక్వాణము వీనులంబడి మనోవీథుల్ బయల్ ముట్టఁగా
ఘోణాగ్రంబులు మీఁదికెత్తుకొని లాంగూలంబు లల్లార్చి గో
శ్రేణుల్ చిందులు ద్రొక్కి యాడుటలు నేఁ జర్చింతు నారాయణా!

51 **గోపో ౾యం నిదధాతి వేణు మధరే, కిం వేత్తి వత్సావనో**
**ప్రౌఢాస్వాద్యమనోజ్ఞనర్తనవచోగానప్రకారానితి**
**క్రీడాహేడనహాసిగోపతరుణీ స్తద్వేణుగానై ర్భవ-**
**ల్లోలా మారవశా వ్యధాః కథమితి ధ్యాయామి నారాయణ !**

మ. పసులంగాపరి యేమెఱుంగు మధురప్రాయోల్లాసద్వృత్తవా
గ్విసరారావము మోవిదా వెదురు గ్రోవిం బెట్టి నాఁడంచు నిన్
గసటుల్ సేయఁగ నాఁడు గోపికల తద్గానంబులన్ మన్మథ
వ్యసనాసక్తులఁ జేయుచందములు నేవర్ణింతు నారాయణా!

52 * **'బాల స్త్వం ధృతవాన్ మహాంత మచలం దేవ శ్చిరాద్వర్షతి,**
**శ్రాంతో నా సి కి' మిత్యమాయికవచః శృణ్వన్ ప్రజావాసినాం,**
**గోపానాం చ గవాం చ హర్ష మధికం కుర్వన్ భయం వజ్రిణః,**
**శైలం ఛత్రవదుద్ధరన్ కరతలే త్వం భాసి నారాయణ !**

మ. జడి యొం(యెం?)తేఁ దడవయ్యె జెయ్యి యలసెన్ శైలంబు మాచేతులం
దిడుమన్నన్ జిరునవ్వుతో వదలినన్ హీనోక్తి గీపెట్ట నె
క్కుడుగోవుల్ బ్రియమంద నిండ్రుఁ డడలం గోవర్ధనాద్రీంద్రమున్
గొడుగై యుండగఁ గేలఁబూనితి గదా గోవింద నారాయణా!

53 **కించిత్స్వేదవిశీర్ణఫాలతిలకః కేశస్ఫురత్కుందకః**
**గణ్డప్రేంఖితకుండలోజ్జ్వలరుచిః స్మేతా త్రిభంగాకృతిః,**
**స్థాణూన్ పల్లవయన్నలౌకికమహాగానామృతాసేచనైః**
**సర్వప్రీణనవేణుగానరసిక స్త్వం భాసి నరాయణ !**

మ. లలితాకుంచితవేణి యందడవి మొల్లల్ జాఱ ఫాలస్థలిన్
దిలకం బొయ్యనజాఱఁ గుండలరుచుల్ దీపింపలేఁ జెక్కులన్
మొలకన్నవ్వుల చూపులోరగిల మేన్ముక్కవ్వంకలం బోవఁగా
నలి గైకొందువు గాదె నీవు మురళీనాట్యంబు నారాయణా!

54 ' **పీత్వాస్మద్గృహదుగ్ధ మత్ర మదవాన్ ధూర్తో ౽సి గోపీషు నః,**
**నిత్యం తిష్ఠసి నో గృహే, ష్వథ వస స్థానే నిశాయాం గవాం'**
**ఇత్థం గోపవచాంసి మందహాసనైః శృణ్వ న్నమానీర్షి తాన్!**
**స త్వం మా కృపయావసీతి శరణం త్వాం యామి నారాయణ !**

శా. మా పాలం గడుగ్రొవ్వి గోపికలతో మత్తిల్లి వర్తింతువే,
మా పాలెంబుల వచ్చియుండుదు వెస న్మాపాలలో నుండుమీ
మా పాలైన సుఖాబ్ధిలో మునుగుచున్ మన్నించి తాగొల్లలన్,
మాపాలంగల వేల్పు నీవె యని కా మన్నింతు నారాయణా!

55 **త్వం గోపీయుగళాంతరే, వ్రజవధూ స్త్వన్మూర్తియుగ్మాంతరే,**
**స్థిత్వా, వర్తులవర్తిషోడశసహస్రాభీరకన్యా యుతః**
**రాసే త్వం కరపాదతాళరుచిరే మధ్యస్థితో నర్తితే**
**రాగాలాపనశోభమానమురళీనాదో ఽసి నారాయణ !**

మ. ఒక కాంతామణి కొక్కడీవు మఱియు న్నొక్కరై కొక్కండవై
సకలస్త్రీలకు సంతసం బలర రాసక్రీడ తన్మధ్య క
ల్పకమూలంబున వేణునాదరస మొప్పంగా, బదార్వేలగో
పికలం జెంది వినోద మొందు నెడ నీ పెంపొప్పు నారాయణా!

56 **త్వద్వీక్షావివశా స్త్వదుజ్జ్వలవపుర్లావణ్యపీయూషధా-**
**రా ఽఽసేకైః పరిపోషయంతి హృదయావాలేషు వాంఛాంకురాన్**
**గోప్యో నిత్యవినూత్నరాగరససంలీనా స్త్వదేకాశయాః**
**గోపీదేహలతావసంతసమయం త్వాం నౌమి నారాయణ !**

మ. లలితంబైన భవత్తనూవిలసనన్ లావణ్యదివ్యామృతం
బలుఁగుల్వారఁగ నీకటాక్షమునఁ దా మందంద గోపాంగనల్
తలఁపుల్ బాదులుకట్టి కందళితనూత్నశ్రీలు వాటింతురా,
నెలతల్ తీవెలు చైత్రవిస్ఫురణమౌ నీయొప్పు నారాయణా!

57 **ధీత్వా ఽసూన్ పయసైవసాక మవధీ ద్యః శైశవే పూతనాం,** (ధీత్వా=త్రాగి)
**భంక్త్వా ఽరేః శకటాకృతే, ర్వృషతనో ర్దైత్యస్య హంతా చ యః,**
**కృష్టోలూఖలపాతితాగయుగళః కంసాసుహర్తా చ యః**
**గోపీకాంక్షితకృ చ్చ యః స మనసి మే త్వం తిష్ఠ నారాయణః !**

శా. లీలన్ బూతకిప్రాణవాయువులు పాలిండ్లందు వెళ్ళించి దు
శ్శీలుండై చను బండిదానవు వెసం జింద్రై పడం దన్ని యా
రోల న్మద్దులు గూల్చి ధేనుదనుజున్ రోఁజంగ నీల్గించి వే
కూలం గంసునిఁ గొట్టి గోపికల కోర్కుల్ దీర్తు నారాయణా!

58 **నామ్నాం తే కథనే న యస్య రసనా, కర్ణౌ కథానాం శ్రుతౌ,**
**హస్తౌ యస్య న పూజనే తవ, మన స్త్వత్పాదనిత్యస్మృతౌ,**
**న జ్ఞానార్జనలాలసా నరజనేః ర్యస్యాస్తి , మూఢాత్మనః,**
**సో ఽయం చే న్న పశుః, పున ర్భువి పశుః కో నామ నారాయణ !**

మ. రసనాగ్రంబున నీదు నామరుచియున్ రమ్యంబుగాఁ జెవ్లుకు
న్నసలారంగ భవత్కథాభిరతియున్ హస్తాబ్జయుగ్మంబులన్
వెస నీపాదసుపూజితాదియుగమున్ విజ్ఞాన మధ్యాత్మకున్
వెస నింపొందనివాఁడు దాఁ బశువు సూ వేదాత్మ నారాయణా!

59 **సాకేతే మధురాపురే వ్రజభువి ద్వారావతీపట్టణే,**
**వైకుంఠే, యమునావిలోలలహరీడోలాసు చ ప్రీతిమాన్,**
**నిత్యం భక్తజనప్రసన్నలలితాకారో యథా క్రీడసి,**
**స్థిత్వా క్రీడ తథైవ మామకమనోగేహే చ నారాయణ !**

మ. వరకాళిందితరంగడోలికలలో వైకుంఠధామంబులో
వెరవొప్పార నయోధ్యలో మధురలో వ్రేపల్లెలో ద్వారకా
పురిలో నాడెడు భంగి నాదుమదిలో భూరిప్రసన్నాననాం
బురుహం బొప్ప నటించుటొప్పును సితాంభోజాక్ష నారాయణా!

60 **గచ్ఛంతీం దధితక్రవిక్రయకృతే గ్రామాంతరం గోపికాం,**
**త్వం ద్రాక్ ప్రాప్య నిరుధ్య నర్మవచనై రుల్లాసనో హాసయస్,**
**ప్రేమాపూర్ణమనోజ్ఞచంద్రశిశిరాలోకై ర్భృశం రంజయస్,**
**తోషం కం ను న దత్తవానితి హృది ధ్యాయామి నారాయణ !**

శా. చల్ల ల్వేఱొక యూర నమ్ముకొను నాసం బోవుచోఁ ద్రోవ నీ
వుల్లాసంబున నడ్డకట్టి మదనోద్యోగానులాపంబులన్
చల్లన్ జల్లని చూపు జల్లుమని గోపస్త్రీలపైఁ జల్లు మీ
చల్లం(ల్లుం?) బోరు తెఱంగు జిత్తమున నే జర్చింతు నారాయణా!

61 **వేదం సాంగమధీత్య శాస్త్రనిచయం జ్ఞాత్వా, పఠిత్వా బహు,**
**శ్రద్ధా మేతి న చే త్త్వదంఘ్రిభజనే లోకః, శ్రుతేనాస్య కిం ?**
**సర్వం తత్ ఖలు నామమాత్రఫలితం జాయేవ వంధ్యా గృహే,**
**సస్యం శుష్క మివ ప్రపాకసమయే, వ్యర్థం చ నారాయణ !**

మ. కలయ న్వేదములున్ బురాణములు బ్రఖ్యాతంబుగా తెల్పి మీ
వలనన్ భక్తివిహీనుఁడైన పిదపన్ వ్యర్థప్రయత్నంబె పో
**కు**లకాంతామణి గొడ్డువోయినగతిం గ్రొవ్వారు సస్యంబు దా
ఫలకాలంబున నీచపోవు పగిదిన్ బద్మాక్ష నారాయణా!

62 **సర్వాఘఘ్న సరిన్నిమజ్జనమపి వ్యర్థం గజస్నానవత్**
**వేదాధీతి రరణ్యరోదనమివ వ్యర్థా శ్రమైకావహా,**
**సర్వే ఽపి క్రతవో భవంతి భసితక్షిప్తాజ్యతుల్యా వృథా,**
**త్వన్నామోక్తి రపి త్వదంఘ్రి భజనం చే న్నాస్తి, నారాయణ !**

శా. స్నానంబుల్ నదులందుఁ జేయుట గజస్నానంబు చందంబగున్
మౌనం బొప్ప జపించు వేద మటవీమధ్యంబులో నేడ్పగున్
నానాహోమము లెల్ల బూడిదలలోన న్వేల్చు నెయ్యై చను
న్నీ నామోక్తియు నీ పదాబ్జరతియున్ లేకున్న నారాయణా!

63 **పంకం పంకిలవారిణైవ తనుసంసక్తం కథం శుధ్యతే ?**
**హార్యం నైకభవాత్తదుర్భర మఘం బాహ్యక్రియాభిః కథం?**
**పాపా న్యద్రిసమా న్యఘాద్రిభిదురా న్మూఢాత్మనో దేహిన-**
స్త్వత్పాదాబ్జజలోక్షణా, న్నతదితరా న్నశ్యంతి నారాయణ !

మ. అల నీటం దగు రొంపిపైఁ జిలికిన న్నానీట నేపాయు నా ?
యిలపాపంబులు దుర్భరత్వము మహాహేయంబునం బొందినం
బలుపై జీవుని దొప్పఁ దోఁగినవి యీ బాహ్యంబునం బాయునే
పొలియుంగాక భవత్సుపాదజలముం బ్రోక్షింప నారాయణా!

64 **త్వద్దాసః స్వమనోంబుజం స్థిరమతి స్త్వద్భక్తిసూత్రేణ యః**
**సంగ్రథ్నాతి భవత్పదాంబుజయుగేనా, ఒఘైః స నిర్ముచ్యతే,**
**స్వచ్ఛాత్మా మహిమానమేతి సదయాలోకై స్తవాసౌ తతః**
**త్వత్సేవాఫలమోక్షవైభవమపి ప్రాప్నోతి నారాయణ !**

మ. తనచిత్తాబ్జము మీపదాబ్జములకుం దాత్పర్యసద్భక్తితం
తున బంధించిన బంధనంబుకతనం దుష్పాపపుంజంబు లె
ల్లను విచ్ఛిన్నములై యడంగు మహిమోల్లాసాబ్ధియైనట్టి దా
సున కింపొందును మోక్షవైభవము దా సుశ్లోక నారాయణా!

65 **జన్మ ప్రాప్య చ దేహిదేహమిళితం లోక స్తు, ధర్మం చరన్,**
**ఆత్మజ్ఞాన మవాప్తు మిచ్ఛతి న చేత్, మాయావశో భ్రశ్యతి,**
**సంగే దేహిశరీరయో రవసితే త్వద్దర్శనే కా గతిః ?**
**యావజ్జీవ మత స్త్వమేవ సుధియాం ధ్యేయో ఽసి నారాయణ !**

మ. తనువుం జీవుఁడు నేక మైన పిదపన్ ధర్మక్రియారంభుఁడై
యనయంబు న్మది దన్నెఱుంగక తుది న్మాయచే మగ్నుఁడై
తనుతత్త్వాది వియోగమైన పిదపం దా నేర్చునే నీదు ద
ర్శన మింపారఁగ, భక్తివైభవమహాసంకాశ నారాయణా!

66 **ఆత్మానం త్వయి సాత్వికేన మనసా దానో ఽహ మిత్యర్పయన్,**
**త్యక్త్వా స్వల్పఫలాన్యదేవభజనం సంపూర్ణశో యో జనః,**
**ప్రీత్యా త్వచ్చరణార్చనప్రవణధీ స్త్వత్సంస్మృతౌ వర్తతే,**
**స త్వాం పశ్యతి హంతి కల్మషతతిం సర్వాం చ నారాయణ !**

మ. తనకున్ సాత్వికసంపదన్విత మహాదానోహ భావంబునన్
ననయంబు న్మది నన్యదైవభజనం బారంగ దూలింపుచున్
జనితాహ్లాదముతోడ నీ చరణముల్ సద్భక్తి పూజించి నిన్
గనుగొన్నంతనె కల్మషంబు లడఁగుం గర్మఘ్న నారాయణా!

67 **సర్వజ్ఞో బహుపుణ్యకార్యకృదపి త్వద్భక్తిహీనో జనో**
**న త్వాం భక్తివశం కదాచన సమే త్యన్యై రనేకై ర్విధైః ,**
**చోరేణాన్యజనస్య కాంక్షితమపి ద్రవ్యం కథం లభ్యతే,** (అయనం = చేరటం)
**న ప్రాప్యం ఖలు తస్య తత్, త్వదయనం భక్త్యైవ నారాయణ !**

మ. పరికింపన్ హరిభక్తి భేషజునకున్ భవ్యంబుగా మీఁద మీ
చరణాంభోరుహ దర్శనంబు గలదే సంప్రీతి నెట్లన్నఁ దా
ధరలోఁ జోరుఁడు గన్న దుస్తరపరద్రవ్యంబుపై నాశలం
బొరయ న్నేర్చునె దుర్లభంబగు గృపాంభోజాక్ష నారాయణా!

68 **ధత్తే జ్ఞానవివేకవన్మనసి య స్త్వన్నామమంత్రం సదా,**
**వాగ్బంధం విదధాతి పాపగణయత్కాలాఖ్యభూతస్య సః**
తాదృగ్భక్తజనః క్రమేణ పరమం భవ్యం పదం యాతి తే,
భక్తి ర్మోక్షపదాధ్వగస్య మహతీ రక్షాస్తి నారాయణ.

మ. పరమజ్ఞాన వివేక పూరిత మహాభవ్యాంతరాళంబునన్
పరగ న్నీ నిజనామమంత్ర మొనరన్ భక్తిన్ననుష్ఠింపుచుం
దురితాన్వేషణకాలభూతము వెసన్ దూలంగ వాకట్టు వాఁ
డరుగున్ భవ్యపదంబు నొందుటకునై యవ్యక్త నారాయణా!

69 **మోహాజ్ఞానసముత్థసంసృతితమోమాలిన్యసంసర్జనం**
**హృత్వా భూరివివేకభస్మకలితై ర్నిర్ణైజనైః, ర్నిర్మలే**
**జ్ఞానాదర్శతలే విసంగహృదయేనా ఉఉత్మాన మాలోకతే,**
**య, స్త్వాం పశ్యతి యోగిదుర్గమపదం ధన్యః స, నారాయణ !**

మ. సరి ఘోరాంధకబోధకారణవిపత్సంసార మాలిన్యమున్
పరమానందసుబోధకారణలసద్భస్మంబు పై నూఁది యా
నిరతజ్ఞానసుకాంతిదర్పణమున న్నిస్సంగుఁడై తన్నుదా
నరయం గాంచిన వాఁడు నిన్నుఁ గనువాఁ డబ్జాక్ష నారాయణా!

70 **య స్త్యక్త్వా  పరుషం వచో, హృది వహన్ త్వత్పాదపూజారతిం,**
**కుర్వన్ కస్యచనాపి నాప్రియకృతిం, నిర్ముక్తకర్మా చరన్,**
**స్థిత్వా తోషవిషాదయో  రవికృతి స్తుల్యానుభూతిం వహన్,**
**స జ్ఞానీ గృహకీరవత్ తవదయాం ప్రాప్నోతి నారాయణ !**

మ. పరుషాలాపము లాడ నోడి, మది నీ పాపార్జ (దార్చ?)నారంభుఁడై
నిరసించేరికిఁ గీడుసేయక , మది న్నిర్ముక్త కర్ముండునై,
పరమానంద నిషేధముల్ సమముగా భావించి వీక్షించు నా
పరమజ్ఞాని, భవత్కృపం బొరయు నో పద్మాక్ష నారాయణా!

71 **యేనా ఽఽత్మాన్యవిశేషబోధ మయతే లోకో,  వివేకః స చ;**
**స్వైరాయాతపరాంగనార్థితరహఃసంగాపయానే ధృతిః ;**
**త్వన్నామాఖ్యమహోచ్చమంత్రమననం  చిత్తే ఁంత్యకాలే ఽపిచ;**
**త్రీణ్యేతాని సుదుర్లభాని, సుకృతీ ప్రాప్నోతి నారాయణ !**

మ. ఒరులం దన్ను నెఱుంగు నియ్యెఱుకయు  న్నిప్పార నేకాంతమం
దరయం బైపడు నన్యభామినులపై నాకాంక్షదూరత్వమున్
మరణావస్థను నీదునామములె సన్మానంబునం దోఁచుటల్
ధరలోన న్నివి దుర్లభంబులు సుధాధామాక్ష నారాయణా!

72 **దృష్ట్వా  వేదపురాణశాస్త్రనిచయాన్ మంత్రాగమాన్ పూర్ణశో,**
**జ్ఞానం ప్రాప్య చ తై స్త్వముక్త ఇతి, యః  శ్రిత్వా త్వదంఘ్రిద్వయం,**
**త్వన్నామామృతపానమాత్రరసికో  వైరాగ్యవాన్ వర్తతే**
**న ప్రాప్నోతి శరీరజన్మజననీస్తన్యం స నారాయణ !**

తెలుగు మూలము :: బమ్మెర పోతన ( అని జనశ్రుతి)

మ.	వెరవొప్ప న్నృహుశాస్త్రమంత్రము లొగి న్వీక్షించి వేతెల్పి మీ
వరనామామృతపూర మానుచుఁ దగన్ వైరాగ్యభావంబునన్
సరి నశ్రాంతముఁ గోరువారు పిదపన్ సంసారమాతుఃపయో
ధరదుగ్ధంబులు గ్రోల నేరరు వెసన్ దైత్యారి నారాయణా!

73	**వేదవ్యాసపరాశరాదిమునయో వేదోక్తదేవో మహాన్**
**కః స్యాద్వేతి విచార్య ' స త్వ' మితి నిశ్చిత్య శ్రితా స్త్వాం సదా**
**త్వత్పాదస్మరణైకలోలహృదయా ఆసన్ మహాజ్ఞానినః,**
**వార్తా చేద్యది తాదృశామపి తథా, కా ఽన్యస్య నారాయణ !**

శా.	వేదంబందు సునిశ్చయుండగు మహా వేల్పెవ్వఁడో యంచు నా
వేదవ్యాసపరాశరుల్ వెదకిన న్వేఱొండు లేఁడంచు మీ
పాదాంభోజము లెల్ల ప్రొద్దు మదిలో భావింతు రత్యున్నతిన్
శ్రీదేవీవదనారవింద మధుపా శ్రీరంగ నారాయణా!

74	**జాయాసూనుధనాదికేంద్రియసుఖేష్వాసక్తిశూన్యో భవన్**
**దుర్దాంతోద్ధతవర్తనేంద్రియగణోద్రేకం శనై ర్వారయన్.**
**అభ్యస్యన్ క్రమశః శమం దమమపి, త్యక్త్వాజగత్సంగతిం ,**
**లోక స్తచ్చరణౌ స్మర న్నవ దయాం ప్రాప్నోతి నారాయణ !**

మ.	సుతదారాప్తజనాది విత్తములపై శూన్యాభిలాషుండునై
యతనోద్రేకయుతంబులై పొదలు నయ్యె యింద్రియవ్రాతముల్
మృతిఁ బొందించి దమంబునన్ శమమున్ మీఱంగ వర్తించు ని
ర్గతసంసారి భవత్కృపం బొరయు నో కంజాక్ష నారాయణా!

75 * **పాత్రేభ్యః ప్రదద త్త్వదర్పణధియా పుణ్యేషు కాలేషు యః**
**స్వర్ణక్షేత్రగృహాన్న నీరధనగోగ్రామాదికాన్ శాస్త్రతః,**
**కుర్వన్ కార్యమితి స్వకర్మ , హృది నో కర్తృత్వభావం భజన్**
**స ప్రేత్య త్రిదశాధిరాడ్విభవమ ప్యత్యేతి నారాయణ !**

మ. ప్రమదం బారగఁ బుణ్యకాలగతులన్ భక్తిన్ననుష్ఠింపుచున్
నమర న్నన్న సువర్ణగోసలిల కన్యాధారుణిగ్రామదా
నము లామ్నాయవిధోక్తి భూసురులకున్ సన్మార్గుఁడై యిచ్చువాఁ
డమరేంద్రార్చితవైభవోన్నతుఁడగు న్నామీఁద నారాయణా!

76 **కాసారస్య జలే చ యావతి మహ త్యల్పే ఽథ వా, విస్తర-**
**స్తావాన్ వారిరుహం చ భూరి రథవా స్వల్పో యథా వర్తతే**
**యావద్యద్విధమస్తి యస్య మనసి జ్ఞానం యథోపాధికం,**
**తావాన్స్తద్విధ ఏవ తస్య మనసి త్వం చాసి నారాయణ !**

మ. ఇల నెవ్వారిమనంబులో నెఱుకదా నెంతెంత గల్గుండునా
కొలదిం బొంది వెలుంగుచుందు కలయ న్గోవింద నీరూపులన్
యలర న్నంబు మితంబులై సరసిలో నంభోరుహంబుల్ దగన్
నిల నొప్పారెడు చంద మొందె దెపుడు న్నీలాంగ నారాయణా!

77 **హృద్గేహోత్తమభక్తిపీఠవిలసల్లక్ష్మీశపాదద్వయీ--**
**దేవం పూజయతో జనస్య నిరతం ధ్యానప్రసూనార్పణైః,**
**ఈశో నాహమిదం స్మరేతి నిరతం వావక్తి మృత్యుం యమః**
**త్వత్పాదార్చనవాన్ కియాన్ ఖలు మహాన్ పుణ్యో ఽస్తి నారాయణ !**

మ. మదిలో నుత్తమభక్తిపీఠము పయిన్ మానాథ మీపాదముల్
గదియం జేర్చిన వాని కే నొడయఁడన్ గా(నం?)దంచు నత్యున్నతిన్
పదిలుండై సమవర్తి మృత్యువునకున్ బాఠంబుగాఁ బల్కు మీ
పదపద్మార్చకు లెంతపుణ్యులొ కృపాపారీణ నారాయణా!

78 **జాత్యాః కిం గణనేన? యత్కులభవో ౽ ప్యంతంతశుద్ధో యది**
**త్యక్త్వా జాత్యభిమాన ముత్కటతమో, జ్ఞానాధికో వర్తతే,**
**లోహైః స్పర్శరసప్రసక్తివశతః ప్రాప్య యథా స్వర్ణతా,**
**లభ్య స్తేన తథా భవత్కరుణయా మోక్ష శ్చ నారాయణ !**

మ. కులమెన్నం గొలదేల యే కులజుఁడుం గోత్రాభిమానాభిలా
షలు నజ్ఞానము బాసి జ్ఞానము మదిన్ సంధించి శుద్ధాత్ముఁడై
యలరారం, బరుసంబుసోఁకు నినుమున్ హేమాకృతిస్తోమమై
వెలయు న్నాగతి వాఁడు ముక్తి కరుగున్ వేదాత్మ నారాయణా!

79 **నిస్తోషాః విఫలప్రయాసవివశాః, నీచా అభాగ్యాః ఖలాః**
**నష్టాః నిష్కరుణాః అధీరమనసః కష్టా రుజాపీడితాః**
**భగ్నాంగాః పతితా నిరంతరమనోమాలిన్యదూష్యా జనా**
**యే తే, త్వత్స్మరణప్రసంగవిముఖాః సర్వే చ నారాయణ !**

మ. నిరతానందవియోగులై నియతులై నిర్భాగ్యులై నీచులై
కరుణాహీనమనస్కులై మలినులై కష్టాత్ములై నష్టులై
పరుషవ్యాధినిబద్ధులై పతితులై భగ్నాంగులై మ్రగ్గు వా రరయ
న్నిన్నొగి నాత్మయుం దిడనివా రబ్జాక్ష నారాయణా!

80 **భోగాఢ్యా అనఘాశయాః సకరుణాః నిత్యానుమోదాన్వితాః**
**ధర్మాసక్తహృదో యశోవిలసితాః రూపాధికాః పూజితాః**
**సంపన్నా జనరక్షిణో గుణయుతా ఉచ్చైఃపదోద్భాసితాః**
**యే తే, త్వత్పదచింతనైకమనసః సర్వే చ నారాయణ !**

మ. ఘనభోగాస్పదులై గతౌఘమతులై కారుణ్యులై ముక్తులై
ధనకీర్తిప్రదులై దయాభిరతులై ధర్మాత్ములై నిత్యులై
మనుజాధీశ్వరులై మనోజనిభులై మాన్యస్థులై స్వస్థులై
యొవరన్నొప్పెడువారు నీపదరుచుల్ యూహించు(చ?)నారాయణా!

81 **నానామ్నాయవచస్సు యోగిహృదయే ష్వాశేశదేవాధిప -**
**బ్రహ్మోద్యుజ్జ్వలమౌళిరత్ననివహే దేదీప్యమానం స్ఫుటం**
**శ్రేయోదాయి ముముక్షుకాంక్షిత మసద్దూరం త్వదంఘ్రిద్వయం**
**భక్త్యాలోకనదర్శనీయరుచిరం ధ్యాయామి నారాయణ !**

మ. విదితామ్నాయనికాయభూతములలో విజ్ఞానసంపత్కళా
స్పదయోగీంద్ర మనస్సరోజములలో బ్రహ్మేంద్రదిక్పాలక
త్రిదశవ్రాతకిరీటరత్నములలో దీపించుచున్నట్టి మీ
పదపద్మంబులు భావగేహమున నే భావింతు నారాయణా!

82 **తారుణ్యే స్మరపీడితం, పరవయ స్యత్యుగ్రరోగార్దితం,**
**కాలే ఽ◌ంత్యే యమబాధితం చ , ధిగిదం బాధాలయం జీవనం!**
**నానాజన్మసు జీవితై ర్బహుతమాం క్లిష్టో ఽహ మేతాదృశైః,**
**మంక్షు త్వత్సదయేక్షణప్రసరణై ర్మాం రక్ష నారాయణ !**

తెలుగు మూలము :: బమ్మెర పోతన ( అని జనశ్రుతి)

మ. పెలయన్ యౌవనకాలమునందు మరుడుఁన్ వృద్ధాప్యకాలంబునన్
బలురోగంబులు నంత్యమందు యముఁడుం బాధింపఁ నట్లైన యీ
పలు జన్మంబులు చాల(లఁజాలఁ?)దూలితి ననుం బాలింపవే దేవ మీ
ఫలితానంద దయావలోకనము నాపైఁ జూపు నారాయణా!

83 **సంసారే బహుకర్మపాశనియతో వర్తే భవై రప్యయై**
**రశ్రాంతం, జలయంత్రబద్ధవృషవ ద్భూయో గతై రాగతైః,**
**ఆర్తో ఽహం పద మాశ్రయే తవ విభో పశ్యన్న గత్యంతరం,**
**మాం సామీక్షణపాతనైః సకరుణై స్త్రాయస్వ నారాయణ !**

మ. బలుకర్మాయుత పాశబంధవితతిన్ బాహాపరిశ్రేణికిన్
జలయంత్రాన్వితబంధయాతనగతిన్ సంసారకూపంబులో
నలరం ద్రిమ్మరుచుండు నన్ను నకటా! యార్తుండనై వేఁడెదన్
వెలయ న్నీకృపచేతఁ జేకొనవె నన్ వేవేగ నారాయణా!

84 **కామక్రోధమదాదికోత్కటతమః పూర్ణత్రియామాం నయన్**
**న్నేకో మోక్షపథే చరామి, విశదం మార్గం న వీక్షే మమ,**
**కించిత్ త్వత్సదయార్ధదృష్టిదినకృద్బింబోదయం కల్పయ,**
**ద్యోతజ్ఞాన ముపేత్య ముక్త్యవసథం యాస్యామి నారాయణ !**

మ. మమహంకారవికారసన్నిభమహామత్తాది లోభాంధకా
రముచే ముక్తికి నేఁగుమార్గ మెఱుగన్ రాదింక నాలోన నీ
విమలాపాంగదయాదివాకరరుచిన్ వెల్గింపు మింపార నో
కమలానందవిహారవక్షలలితా! కంజాక్ష నారాయణా!

85 **నిత్యం భీషయతే మమారి రివ మాం పాపవ్రజో ऽనువ్రజస్**
**ప్రాప్తం త్వత్పదవజ్రపంజర మముం మాం రక్ష భక్తావన !**
**త్రాణం తే బిరుదస్య కార్య మధునా, త్రాణం న మే కేవలం,**
**ప్రత్యక్షం తవ దుఃఖితే తవ జనే, కీర్తి ర్న నారాయణ !**

మ. పరిపంథిక్రియ నొత్తి వెంటఁబడు నప్పాపంబుఁ దూలించి మీ
చరణాబ్జస్థితిపంజరంబు శరణేచ్ఛం జొచ్చితిం గావుమీ
బిరుదుం జూడుము మీరు సూడఁగ భవద్భృత్యుండు దుఃఖంబులం
బొరయ న్మీకపకీర్తిగాదె శరదాంభోజాక్ష నారాయణా!

86 ∗ **శీలం సత్య ముదారతా చ కరుణా శాంతిః సదాచారతా,**
**ధైర్యం సర్వహితప్రవృత్తి రచలా ధైర్యం చ శుద్ధా మతిః,**
**త్వద్ధ్యానం విషయప్రలోభశమనం, సర్వే ప్యమీ సద్గుణాః**
**పర్యాయా స్తవ సేవనస్య చ తవ ప్రాప్తే శ్చ నారాయణ !**

మ. సతతాచారము సూనృతంబు కృపయున్ సత్యంబునున్ శీలమున్
నతి శాంతత్వము చిత్తశుద్ధి కరమున్ నధ్యాత్మయున్ ధ్యానమున్
దృతియున్ ధర్మము సర్వజీవహితముం దూరంబు గాకుండ స
మ్మతికిం జేరువ మీ నివాససుఖమున్ మానాథ నారాయణా!

87 **కృష్ణావేత్రవతీసువర్ణముఖరీభాగీరథీగౌతమీ**
**భద్రాసూర్యసుతాపవిత్రసలిలే నిత్యం కృతై ర్మజ్జనైః**
**స్నానై ర్వార్ధిజలే ऽథవా సురనదీస్నానేన వా య ద్భవేత్**
**పుణ్యం త ద్భవతి త్వదీయచరణస్మృత్యా చ నారాయణ !**

మ. భవనాసిన్ గయ తుంగభద్ర యమునన్ భాగీరథిం గృష్ణ వే
త్రవతి న్నర్మద పెన్న గౌతమి పయోరాశి న్వియద్గంగయం
దవగాహంబున నైనపుణ్యములు బెంపారంగ నేఁ డిచ్చటన్
భవదంఘ్రి స్మరణంబునం గలుగు నో పద్మాక్ష నారాయణా!

88 **దృష్ట్వా గ్రామపగేహసేవకకృతం దౌష్ట్యం చ సోఢం జనైః,**
**దాసానాం తవ దాసదాస ఇతి మాం మత్వా త్రిలోకీపతేః**
**దౌష్ట్యా న్యాచరితాని కాన్యపి మయా ఘోరాణి దుర్మేధసా,**
**భీత్యార్తం దయయా న తాని గణయన్ మాం పాహి నారాయణ !**

మ. ధర గ్రామాధిపు నింటిదాసుఁడు పెసం దాద్రోహముం జేసినన్
పరగం జెల్లుట సూచి తీ భువన సంపాద్యుండ పైనట్టి మీ
వరదాసావలిదాసదాసినని దుర్వారౌఘముల్ జేసితిన్
కరుణం జేకొని కావుమయ్య త్రిజగత్కల్యాణ నారాయణా!

89 **సర్వేషాం త్వమహేతుబాంధవ ఇతి శ్రుత్వా శ్రుతౌ కీర్తితం**
**త్వాం శాస్త్రేషు చ, తద్విధానుసరణాత్ త్వాం సౌమ్య శక్తో ఽప్యహం,**
**యాం కాంచి చ్ఛ కృపాం కరోషి నతు చే న్మయ్యాదరాత్త్వం, వద**
**స్తోత్రం మే కిమృణం ను ? తే కథమృణం శ్రీశస్య నారాయణ !**

మ. గణుతింపన్ బహుధర్మశాస్త్ర నిగమౌఘం బెప్పుడు న్ని న్న కా
రణబంధుండనిచెప్ప నత్తెఱఁగు దూరంబందకుండంగ, నే
బ్రణతుల్ జేసెదఁ గొంతయైన గణుతింపం బాడి లేకుండినన్
ఋణమా నానుతి, నీవు శ్రీపతివి నీకేలప్పు? నారాయణా!

90 **కాసారే కరియూథపే మకరసంగ్రస్తాఘ్రికే క్రోశతి**
**' క్లిష్టస్యాథ మమ త్వమేవ శరణం పాహీ ' తి నష్టౌజసి,**
**చక్రం తే శతసూర్యభాసి మకరం ఛిత్వా తదా ఽఽవీర్గజం.**
**పాయా భక్తమహావిపత్తిహరణావిర్భూత ! నారాయణ !**

మ. కరినాథుండు జలగ్రహగ్రహణ దుఃఖాక్రాంతుఁడై యీశ మీ
శరణంబన్నఁ గృశానుభాను శతతేజస్స్ఫూర్తియైనట్టి మీ
కరచక్రంబున నక్రకంఠము వెసన్ ఖండించి మించెం దయా
పరసద్భక్తభయానకప్రకరసత్ప్రాకట్య నారాయణా!

91 **యద్బుద్ధ్యా గజయూథపశ్చ సరసి త్వామస్మర న్నిర్బలో,**
**యద్బుద్ధ్యా ద్రుపదాత్మజా చ సదసి త్వామస్మర న్మానినీ,**
**యద్బుద్ధ్యా బలిభుగ్వనే ఽప్యగతిక స్త్వామస్మరత్ , జాయతాం**
**సా బుద్ధి ర్మమ చ త్వదుత్కటదయాలాభేన నారాయణ !**

శా. ఏభావంబున నిన్ దలంచె గజయూథేంద్రుండు నాపన్నుఁడై
యేభావంబున ద్రౌపదయ్యెడ రమాధీశా యనె న్వాయసం
బేభావంబున నీశరణ్య మనెనో యీనీకృపాదృష్టిచే
నాభావంబున నీతలంపుఁ గలుగ న్నాకిమ్ము నారాయణా!

92 **గేహిన్యా స్తవ భిక్షయా ఽత్యజ దసౌ భిక్షాకపాలం హరః,**
**త్వన్మంత్రస్య జపా త్స ఈశ్వర ఇతి స్వీయా మభిఖ్యాం యయౌ,**
**సాహాయ్యేన తవాదహత్స గిరిశో ఽ జయ్యం పురాణాం త్రికం**
* **మాహాత్మ్యస్య శివస్య హేతు రితి యః, స త్వం హి నారాయణ !**

శా. నీలగ్రీవుఁడు చేతిపున్క విడిచె న్నీయింతి భిక్షంబునన్
నీలగ్రీవుఁడు నీశ్వరాఖ్యఁ దనరె న్నీనామజప్యంబునన్
నీలగ్రీవుఁడు మించి త్రుంచెఁ బురముల్ నీ ప్రాపు సేవించినన్
నీలగ్రీవమ(ము?)ఖాబ్జభాస్కరకృపానిత్యాత్మ నారాయణా!

93 **త్వాం యో వర్ణయతే న వాక్యవిసరై ర్మూకః స నారాయణ !**
**త్వాం యో నైవ శృణోతి కర్ణయుగళేనైడః స నారాయణ !**
**త్వాం యో నార్చయతే సమస్తకరణై ర్నష్టః స నారాయణ !**
**త్వాం యో నాత్మని వీక్షతే యతమనాః , భ్రష్టః స నారాయణ !**

మ. నినువర్ణింపనివాఁడు మూఁగ మదిలో నీనామమున్ వీనులన్
విని మోధింపని వాఁడు చెవ్డు మరినిన్ పేడ్కన్ మనోవీథినిన్
గని పూజింపనివాఁడు నాశకరుఁడౌ కర్మక్రియారంభుఁడై
తనలోఁ గాననివాఁడు నీచమతివో తత్వజ్ఞ నారాయణా!

94 **స్తోత్రే తే విమనా విమూఢహృదయో యః సేవతే దైవతా-**
**న్యన్యా న్యల్పఫలప్రదాని, నియమై ర్నానావిధై రర్చనైః,**
**శాంతే హవ్యవహే స భస్మని జుహో త్యాజ్యేన మంత్రై ర్ముహు-,**
**ర్యుక్తాయుక్తవివేకలేశరహితో మూఢః స నారాయణ !**

మ. నినువర్ణింపని నీచబంధమతి దానిర్మగ్నమూఢాత్ముఁడై
పెనుదైవంబులఁ గోరి తా మనమునన్ సేవించు చందంబు తా
ననలం బారిన భూతియందు వెలయ న్నాజ్యాహుతుల్ పూనివే
ల్చిన చందంబున వ్యర్థమై తనరుఁ జూ, చిద్రూప నారాయణా!

95 **దగ్ధుం కిం రసనా త్వదుక్తివిముఖా చేదస్తి, మేఘద్యుతే !**
**దగ్ధుం కిం శ్రవణౌ త్వదుక్తివిముఖౌ నీరేజపత్రేక్షణ!**
**దగ్ధుం కిం ను కరౌ త్వదర్చనవిధౌ సక్తౌ నచే ద్భూపతే!**
**దగ్ధుం కిం ను మనః స్మృతి స్తవ నచే ల్లోకస్య నారాయణ !**

మ. నిను వర్ణింపని జిహ్వ దాఁబదటికా? నీలాభ్రదేహాంగకా
నిను నాలింపని చెవ్లు దాఁబదటికా! నీరజపత్రేక్షణా
నినుఁబూజింపని కేలు దాఁ బదటికా? నిర్వాహకక్ష్మాతలా
నినుఁ జింతింపని యాత్మ దాఁ బదటికా? నిర్వాణ నారాయణా!

96 **" మాతా త్వం , జనకో ఽసి మే , త్రిభువనీనాథ స్త్వమేవాసి చ,**
**త్వం మే బంధుజన శ్చ, సర్వమునిసంస్తుత్య స్త్వమే వాసి చ,**
**త్వం సర్వే మనవ, స్త్వమేవ జగతః కర్తా, గతి ర్నః పరా."**
**యేషాం వాక్య మిదం సదా, తవ జనా స్తే నామ నారాయణ !**

శా. నీవే తల్లివి నీవ తండ్రి వరయ న్నీవే జగన్నాథుఁడౌ
నీవే నిశ్చలబాంధవుండ వరయ న్నీవే మునిస్తుత్యుఁడౌ
నీవే శంకరమూలమంత్ర మరయన్ నీవే జగత్కర్తవున్
నీవే దిక్కను వారి వారలె కడు న్నీవారు నారాయణా!

97 **త్వాం విశ్వస్య పరం బహూని కృతవాన్ పాపాని చాజన్మనః,**
**నాన్యా మే గతి రస్తి సంప్రతి, భజే త్వామేవ సర్వాత్మనా,**
**స్వామిన్ మాం శమనాయ మార్పయ ,కృపాపాత్రం త్వదీయం జనం,**
**భక్తాపత్తిమిరార్క! ధర్మపురిలక్ష్మీశా ఽవ, నారాయణ !**

**తెలుగు మూలము :: బమ్మెర పోతన ( అని జనశ్రుతి)**

మ.	అపరాధంబులు నిన్ను నమ్మి వినుమే నాజన్మపర్యంతమున్
విపరీతంబుగఁ జేసినాఁడనిఁక నీవేదిక్కు నాలోనికిన్
గపటం బింతయులేక దండధరుకుం గట్టీక రక్షింపు మీ
కృపకుం బాత్రుఁడనయ్య ధర్మపురిలక్ష్మీనాథ నారాయణా!

98	**విస్రంభా త్కృతవా నహం తు దురితం నామ్నాం మహత్త్వే తవ,**
**ప్రీత్యై పద్యశతం మయా కృతమిదం త్వత్పాదయో రర్పితం,**
**విశ్వాసోఽస్య మయీతి భావయ, దయాం ధృత్వా భృశం , రక్ష మాం,**
**మాతా వా ఽథ పితా స్తు వా , మమ వినా త్వాం కోను నారాయణ !**

శా.	చెల్లం జేసితి పాతకంబులు మదిన్ శ్రీనాధ మీనామముల్
పొల్లుల్ బోవని నమ్మి పద్యశతమున్ బూర్ణంబుగాఁ జెప్పితిన్
చెల్లం బో నను నమ్మె వీఁడని దయం జేపట్టి రక్షింపుమీ
తల్లిం దండ్రియు నీవుగాక యొరులే తర్కింప నారాయణా!

99	**హే పద్మేక్షణ ! హేముకుంద !నృహరే! వైకుంఠ! తార్క్ష్యధ్వజ!**
**హే నాగేశశయాన! కేశవ! జగత్స్వామిన్! సురామిత్రహృత్!**
**గోవిందా! ఽచ్యుత! వాసుదేవ! వసుమత్యుద్ధార! లక్ష్మీపతే!**
**హే పీతాంబర ! భక్తవత్సల ! దయామాధేహి , నారాయణ !**

మ.	నరసింహాచ్యుత వాసుదేవ వికస న్నాళీకపత్రాక్ష భూ
ధర గోవింద ముకుంద కేశవ జగత్త్రాతాహితల్పాంబుజో
దర దామోదర తార్క్ష్యవాహన మహాదైత్యారి వైకుంఠమం
దిర పీతాంబర భక్తవత్సల కృపన్ దీపింపు నారాయణా!

100 **త్వాం లక్ష్మ్యాః స్వకటాక్షవీక్షణవశాత్ సంపత్ప్రదాత్ర్యాః పతిం,**
**కుర్వాణం శయనం ఫణీశ్వరతనౌ క్షీరాంబురాశౌ సుఖం,**
**లోకోత్పాదకసూనుధాతృజననం నాభ్యుత్థనీరేరుహాత్,**
**పాపధ్వంసిమరుత్సరిజ్జనిపదం ధ్యాయామి నారాయణ !**

మ. కడకంటం గడలేని సంపదలొగిం గావింపు లక్ష్మీశ పా
ల్కడలిన్ బన్నగశాయిపై, భువనముల్ గల్పించు సత్పుత్రునిన్
బొడమన్ జేసిన నాభిపంకజ, జగత్పుణ్యాత్మ భాగీరథీ
పడతింగన్న పదార విందముల నే భావింతు నారాయణా!

101 **వేదా స్తీర్థనిషేవణం జపతపోయజ్ఞోపవాసాః వ్రతం,**
**మంత్రో దాన మితి ప్రకృష్టచరితా, న్యేషాం ఫలం వా పునః,**
**తేషామేవ భవంతి భక్తివివశా ధ్యాయంతి యే త్వాం సదా,**
**నాన్యేషాం ప్రభవంతి, కిం బహువిధై ర్వాక్యై స్తు నారాయణ !**

మ. తపముల్ మంత్రసమస్త యజ్ఞఫలముల్ దానక్రియారంభముల్
జపముల్ పుణ్యసుతీర్థసేవఫలముల్ సద్వేదవిజ్ఞానమున్
ఉపవాస వ్రతశీలకర్మ ఫలముల్ యొప్పార నిన్నాత్మలో
నుపమింపం గలవారికే గలుగు వేయు న్నేల నారాయణా!

102 **శ్రుత్వా వేదపురాణశాస్త్రకథితం సర్వత్ర 'నారాయణే-**
**త్యాలాపః పర, మాశు హంతి దురితం శ్రేయో దదాతీ' త్యహం,**
**' హే నారాయణ పాహి మామితి ' సదా క్రోశామి, భక్త్యా శ్రయే**
**త్వామేవ, శ్రితపాలనప్రథిత మాం సంరక్ష నారాయణ !**

శా. శ్రీనారాయణ! యన్నఁ జాలు దురితశ్రేణి న్నివారింపఁగా
నానందస్థితి గల్గునంచు నిగమార్థానీక మెల్లప్పుడున్
నానాభంగులఁ జెప్ప నేను విని శ్రీనారాయణా! యంచు ని
న్నే నే నెప్పుడు గొల్తుఁ బ్రోవఁగదె తండ్రీ నన్ను నారాయణా!

103 **నానారూపమహౌఘసంఘహరణం , కైవల్యలాభప్రదం,**
**మంత్రోత్తంస మనన్యగామిశరణం , త్వన్నామ యన్నామ తత్,**
**వక్త్రే భక్తిభరేణ యస్య న సదా నానద్యతే దుర్మతేః,**
**వక్త్రం తత్, తరుకోటరేణ తులితం, కిం తేన, నారాయణ !**

**(ఇది 33 వ పద్యమే. ఘోరాత్మ అని అక్కడ, దేహంబు అని ఇక్కడ,అన్నాడు. అనువాదంలో పూర్వార్థం కొద్దిగా మార్చాను. కోటరం అనే ఉపమానానికి సరిపోయేటట్లు, నేను రెండు చోటులలోను వక్త్రం అని తీసుకొన్నాను. మూలానుసారమే కావాలంటే, దానికి మారుగా కాయం అని అనవచ్చు.)**

మ. కలితాఘౌఘ వినాశకారి యగుచుం గైవల్య సంధాయియై
నలి నొప్పారెడు మంత్రరాజ మగు నీ నామంబు ప్రేమంబునన్
అలరన్నెవ్వని వాక్కునం బొరయదో యన్నీచు దేహంబు దా
వెలయన్ భూరుహకోటరం బదియ సూ వేదాత్మ నారాయణా!

104 **ప్రత్యేకం దశభిః పురాణచరితం, నానావతారక్రమో,**
**రూపం నామ చ కీర్తితాని లలితై శ్చత్వారి పద్యైః క్రమాత్,**
**ఉక్తం వింశతిభిశ్చ కృష్ణచరితం జ్ఞానం చ మోక్షం తత-**
**త్త్వాత్పాదార్పిత మేతదస్తు శతకం మోదాయ నారాయణ !**

మ. రమణీయంబుగ నాదిమంబు నవతారంబున్ భవద్దివ్యరూ
పము నామామృతమున్ దలంప దశకప్రాప్తయ్యెఁ గృష్ణావతా
రము సుజ్ఞానము మోక్షమున్ ద్వివిధసంప్రాప్తిన్ శతాంధ్రాఖ్యకా
వ్యము నర్పించితి మీ పదాబ్జములకున్ వైకుంఠ నారాయణా!

105 **త్వద్రూపస్య సమీక్షణం, శ్రవణమ ప్యుచ్చై శ్చరిత్రస్య తే,**
**త్వన్నిర్మాల్యసుమానుమోదభజనం, త్వత్పాదతోయోక్షణం,**
**త్వద్దత్తాహరణం, త్వదేకజపనం చేచ్ఛామి మే, తత్త్రియా-**
**నిష్ఠం జన్మని జన్మనీహ కురు భో! మా మాదినారాయణ !**

**నారాయణశతకస్య సంస్కృతానువాదః సమాప్తః.**

శా. నీమూర్తుల్ గన నీకథల్ వినఁ దుదిన్ నీపాదనిర్మాల్య ని
ష్ఠామోదంబు నెఱుంగ, నీచరణతోయంబాడ, నైవేద్యముల్
నీమంబొప్ప భజింప నీజపము వర్ణింపన్ గృపం జేయవే
శ్రీ మించన్ బహుజన్మజన్మములకున్ శ్రీయాది నారాయణా!

ఇది శ్రీపరమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాండిత్య పోతనామాత్య ప్రణీతంబైన నారాయణ శతకంబున సర్వంబును సంపూర్ణము .

**శతకాలకు గద్య ఉండటమే వింత. పైగా '...శతకంబున సర్వంబును సంపూర్ణము.' అని ఉండటం ఏమిటి? కావ్యం చివరి ఆశ్వాసములోనో , లేక కావ్యభాగమైతే దాని చివరనో, ఆ కావ్యం గాని ఆ కావ్యభాగం గాని ముగిసినట్లు గుర్తుగా 'సర్వంబును సంపూర్ణము' అని వ్రాస్తారు. భాగవతంలోని గద్యనే, లేఖకులు ఇక్కడ వ్రాసి ఉంటారు.**

-*-

## ఉపసంహారః

నారాయణశతకాఖ్యం
పోతనకృతమి త్యనుశ్రుతం కావ్యం
ఆంధ్రవిషయప్రసిద్ధం,
తస్య కృతః సంస్కృతానువాదో ఽ యం.

వేదాక్షిఖదృశి (2024) హూణే,
ఋతు వారిధి రత్న శశిని శాకే ఽ బ్దే (1946)
క్రోధిసమాశ్విన శుక్ల
ప్రతిపది ( 02-10-2024) రచనం సమాప్త మేతదభూత్.

ఉచ్యతే కవివృత్తాంతం గ్రంథాతే ఽ త్ర సమాసతః.
ప్రపంచవ్యవహారార్థం జిజ్ఞాసూనాం కృతే ఽ స్త్వితి

ఆంధ్రః కుత్ససగోత్రో
జోగాంబాసుబ్బరాయయోః పుత్రః,
నందవరవిప్రవంశ్యో
మార్కండేయప్రసాదనామా ఽ హమ్.

-*- ఇతి శమ్ -*-